


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 02 | సంచిక 329 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | సోమవారం 07 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-

# నర్సు హత్య కేసులో ఫాస్ట్‌ట్రాక్ విచారణ

## - నిందితుడిపై కఠిన చర్యలకు సీఎం ఆదేశం




- భద్రతా లోపాలు, యాజమాన్య నిర్లక్ష్యంపై పూర్తి స్థాయి విచారణకు సీఎం ఆదేశం
- సాంకేతిక ఆధారాలతో వేగంగా ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని పోలీసులకు స్పష్టం చేసిన సీఎం
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు
- ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచన

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైదరాబాద్ శివార్లలోని తుక్కుగూడలో గల ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో నర్సు హత్యాచారానికి గురైన ఘటనను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్రంగా పరిగణించి, దీనిపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, బాధితురాలి వసతి ప్రదేశంలో భద్రతా ఏర్పాట్లు, యాజమాన్య నిర్లక్ష్యం మరియు మహిళా ఉద్యోగుల భద్రతా నిబంధనల అమలు వంటి అంశాలన్నింటినీ పరిశీలించాలని స్పష్టం చేశారు. ఈ కేసులో ఇప్పటికే నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో, ఫోరెన్సిక్ మరియు సాంకేతిక ఆధారాలను వేగంగా సేకరించి పకడ్బందీగా సమగ్ర ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి సత్వర న్యాయం చేకూరేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపేందుకు న్యాయ, పోలీసు, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం తరపున మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి, ఇలాంటి ఘటనలకు కారణమయ్యే వ్యవస్థాపరమైన లోపాలను సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు.

## 'దిమాగీ నక్సల్' పిల్ ఇచ్చా..

### వాళ్లంతా బయటకొచ్చారు - ప్రధాని మోదీ



- 'దిమాగీ నక్సల్' అనే హోమియోపతి మాత్రతో విమర్శకుల అసలు రంగు బయటపడిందన్న మోదీ
- గత ప్రభుత్వాల హయాంలోని వైఫల్యాలను విద్యార్థులకు వివరించిన ప్రధాని
- 2008 ఆర్థిక సంక్షోభం ఎదుర్కోవడంలో నాటి ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- కరోనా, యుద్ధం వంటి సంక్షోభాలను తన ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొందని వెల్లడి
- భారత్ విఫలం కావాలని కోరుకునే వారి ఆశలు నెరవేరడం లేదని వ్యాఖ్య

»2

## 8 హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు..

### - జాబితా విడుదల చేసిన కేంద్రం



- దేశంలోని 8 హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తుల నియామకం
- సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు కేంద్రం ఆమోదం
- వివిధ హైకోర్టులలో పనిచేస్తున్న న్యాయమూర్తులకు సీజేలుగా పదోన్నతి
- పాట్నా హైకోర్టు కొత్త సీజేగా జస్టిస్ వల్లూరి కామేశ్వరరావు నియామకం

»2

## ప్రయివేటీకరణ కథనాల పై క్లారిటీ ఇచ్చిన ఇస్రో



- ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన భారత అంతరిక్ష సంస్థ
- మా పాత్ర తగ్గదు, మరింత కీలకమవుతుందని స్పష్టీకరణ
- అధునాతన పరిశోధనలపై దృష్టి పెడతామన్న ఇస్రో
- ప్రైవేట్ రంగ భాగస్వామ్యం సామర్థ్యాన్ని పెంచడానికేనని వెల్లడి
- 2035 నాటికి భారతీయ అంతరిక్ష్ స్టేషన్ ఏర్పాటు లక్ష్యం

»2

## హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్



- ట్రాన్స్‌జెండర్ల బలవంతపు వసూళ్లపై స్పెషల్ డ్రైవ్‌కు డీజీపీ ఆదేశం
- గతంలోనూ ఇలాంటి దందాలను అరికట్టామని వెల్లడి
- చింతల్‌లో గృహప్రవేశం వద్ద రూ. 50 వేలు డిమాండ్ చేసిన ఘటన వైరల్
- ప్రభుత్వ ప్రోత్సాహంతో పలువురు ట్రాన్స్‌జెండర్లు మంచి పేరు తెచ్చుకున్నారని ప్రశంస
- అన్ని కమిషనరేట్ల పరిధిలో తనిఖీలు చేపట్టాలని పోలీసులకు సూచన

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** కొందరు ట్రాన్స్‌జెండర్లు శుభకార్యాల వద్ద బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలపై తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి బెదిరింపులు, దోపిడీలను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా మరోసారి ప్రత్యేక డ్రైవ్ (స్పెషల్ డ్రైవ్) చేపట్టాలని అన్ని కమిషనరేట్ల సీపీలను ఆదేశించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని చింతల్‌లో ఓ గృహప్రవేశ వేడుకలో ట్రాన్స్‌జెండర్లు రూ. 50,000 డిమాండ్ చేసిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో డీజీపీ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. సెప్టెంబర్ 4న చింతల్ ప్రాంతంలో ఓ కుటుంబం తమ నూతన గృహంలోకి ప్రవేశించేందుకు రాగా, కొందరు ట్రాన్స్‌జెండర్లు వారిని అడ్డుకున్నారు. ఇంట్లోకి వెళ్లాలంటే రూ. 50,000 ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. అంత మొత్తం ఇచ్చుకోలేమని బాధితులు చెప్పినా వినకుండా అసభ్యంగా ప్రవర్తించి, శాపనార్థాలు పెట్టారని బాధితురాలు వీడియో ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించడంతో, ఇలాంటి వసూళ్ల దందాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు పోలీసులను కోరారు...

»2

## అసెంబ్లీ సమావేశాల తర్వాత రోడ్డెక్కనున్న కేసీఆర్..

### - భారీ ప్రజా ఉద్యమానికి పిలుపు



- కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా కేసీఆర్ భారీ ఉద్యమం
- కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులపై నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్న హరీశ్ రావు
- సీఎం రేవంత్ భాష వల్లే కేసీఆర్ సభకు రావట్లేదన్న వెల్లడి
- అసెంబ్లీ లోపల, బయట సర్కారును నిలదీయాలని బీఆర్ఎస్ నిర్ణయం
- ముందు రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. సోమవారం ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల తర్వాత, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా భారీ ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించనున్నారని పార్టీ ప్రకటించింది. ఆదివారం ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ శాసన సభాపక్ష సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం వివరాలను అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాకు వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నీటిని ఎత్తిపోయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం 80 శాతం పూర్తి చేసిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మిగిలిన పనులు పూర్తిచేస్తే 60 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందని, కానీ కాంగ్రెస్ సర్కారు కక్షపూరితంగా దాన్ని పక్కనపెట్టిందని విమర్శించారు. "ఈ రెండు ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా, రాబోయే రోజుల్లో స్వయంగా కేసీఆర్ లక్షలాది మందితో ప్రత్యక్ష ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించాం" అని హరీశ్ రావు తెలిపారు. అసెంబ్లీలోనూ ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. సెక్షన్ 22ఏ కింద భూములను 'నిషేధిత జాబితా'లో చేర్చి రైతులను వేధించడం, విద్యుత్ కోతలు, రుణమాఫీ వైఫల్యం, పాలిటెక్నిక్ జీవో 97 రద్దు, సింగరేణి కుంభకోణాలు, పీఆర్సీ, డీఏలు, ఈహెచ్ఎస్ అమలులో వైఫల్యాలపై ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తామన్నారు. అసెంబ్లీకి కేసీఆర్ హాజరు కాకపోవడంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను హరీశ్ రావు తిప్పికొట్టారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాడే వీధి స్థాయి భాషను వినడానికి కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిన అవసరం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో ఎన్టీఆర్, జయలలిత, చంద్రబాబు వంటి నేతలు ...

»2

## హైదరాబాద్‌లో 'అహింసా స్థూపం'..

### ఆవిష్కరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



»2

## 2040 వరకు తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం : మహేశ్ గౌడ్



»2

## గణేశ్ ఆగమన్ కార్యక్రమంలో విషాదం

### - విద్యార్థి మృతి



»2

## అసెంబ్లీ సమావేశాల తర్వాత
# రోడ్డెక్కనున్న కేసీఆర్..
### - భారీ ప్రజా ఉద్యమానికి పిలుపు

**మొదటిపేజీ తరువాయి..** శాసనసభలో అవమానాలకు గురైనప్పుడు సభను బహిష్కరించి, ప్రజా తీర్పుతో తిరిగి ముఖ్యమంత్రులుగా వచ్చారని, కేసీఆర్ కూడా అదే మార్గంలో పయనిస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నేత భద్రత ఖర్చుపై మాట్లాడే సీఎం రేవంత్ రెడ్డి, కనీసం వార్డు మెంబర్‌గా కూడా లేని తన సోదరుడు తిరుపతి రెడ్డికి నలుగురు గన్‌మెన్లను పెట్టి రూ.40 కోట్లు ఖర్చు చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశాన్ని కూడా సభలో ప్రస్తావిస్తామన్నారు. ప్రజా సమస్యలపై సమగ్ర చర్చకు వీలుగా అసెంబ్లీ సమావేశాలను నెల రోజుల పాటు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ రాజీనామా చేయాలన్న కాంగ్రెస్ డిమాండ్‌పై స్పందిస్తూ.. 'ఆరు గ్యారెంటీలు', రుణమాఫీ హామీని నిలబెట్టుకోనందుకు ముందుగా సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. పాలన చేతగాక, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుండటంతోనే.. కేసీఆర్ రాజీనామా అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్నా.. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు, దళిత, గిరిజన, బీసీ వర్గాలను దారుణంగా మోసం చేసిందని విమర్శించారు.

## హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలపై
# డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్

**మొదటిపేజీ తరువాయి..** ఈ ఘటనపై స్పందించిన డీజీపీ సీవీ ఆనంద్, ఇటీవల కాలంలో ఇలాంటి ఫిర్యాదులు తన దృష్టికి వస్తున్నాయని అంగీకరించారు. తాను హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి బెగ్గింగ్ రాకెట్లు, బలవంతపు వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నియంత్రించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ అదే తరహా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అదే సమయంలో, ట్రాన్స్‌జెండర్ల జీవనోపాధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని డీజీపీ ప్రస్తావించారు. ప్రభుత్వ చొరవతో ఎందరో ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ అసిస్టెంట్లుగా, ఇతర విభాగాల్లో ఉద్యోగాలు పొంది ఎలాంటి ఫిర్యాదులు లేకుండా మంచి పేరు తెచ్చుకుంటున్నారని ఆయన వివరించారు.

## 2040 వరకు తెలంగాణలో
## కాంగ్రెస్‌దే అధికారం : మహేశ్ గౌడ్

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తాము పోరాటాలు చేశామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కేసీఆర్ రాజీనామా చేయాలంటూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మహాధర్నాలో మాట్లాడిన ఆయన, వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు, పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గానికి మధ్య తేడాపై ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, బీఆర్ఎస్ నాయకులకు ఆ సవాల్‌ను స్వీకరించే ధైర్యం ఉందా? అని నిలదీశారు. గతంలో కేసీఆర్ చేసిన కొండంత అప్పులను మోస్తూనే తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. కేటీఆర్ కేవలం సోషల్ మీడియాకే పరిమితమై క్షణికానందం పొందుతున్నారని, ఆయన చదువుకున్నప్పటికీ సంస్కారం లేని రీతిలో ప్రవర్తిస్తున్నారని మహేశ్ గౌడ్ దుయ్యబట్టారు. తెలంగాణ సంస్కృతిని కాపాడుతూ గద్దర్, అందెశ్రీ, పూలే, సర్దార్ సర్వాయి పాపన్న వంటి మహనీయులను గౌరవించిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. కేసీఆర్ తన కొడుకు, అల్లుడి రాజకీయ ప్రయోజనాల కోసం ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడటంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. కేసీఆర్ చేత కాకపోతే రాజీనామా చేసి తప్పుకోవాలని హితవు పలికారు. రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు ఏలే శక్తి కాంగ్రెస్‌కు ఉందని, తెలంగాణలో 2040 వరకు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని తేల్చిచెప్పారు. తెలంగాణ మట్టిలో బీఆర్ఎస్ అనే మొక్క ఇప్పటికే వాడిపోయిందని, బీజేపీ అనే మొక్క అసలు మొలకెత్తనే మొలకెత్తదని ఆయన ఎద్దేవా చేశారు.

## గణేశ్ ఆగమన్ కార్యక్రమంలో విషాదం
### - విద్యార్థి మృతి

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్‌లో గణేశ్ నవరాత్రులు ప్రారంభం కాకముందే విషాదం చోటుచేసుకుంది. ముషీరాబాద్‌లోని రాంనగర్ చౌరస్తాలో నిర్వహించిన 'గణేశ్ ఆగమన్' కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో బద్రీనాథ్ (19) అనే ఇంజినీరింగ్ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ముషీరాబాద్‌లోని రాంనగర్ చౌరస్తాలో 'శ్రీ గణపతి యూత్ అసోసియేషన్' ఆధ్వర్యంలో వినాయక ఆగమన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో భక్తులు, యువకులు తరలి వచ్చారు. అయితే, ఒక్కసారిగా జనం గుమిగూడటంతో తీవ్ర తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బద్రీనాథ్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. బద్రీనాథ్ స్వస్థలం ఆంధ్ర ప్రదేశ్‌లోని కడప జిల్లా. ఆయన ప్రస్తుతం హైదరాబాద్ రాంనగర్‌లోని గౌరీశంకర్ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తూ, అబిడ్స్‌లోని మెథొడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో బీటెక్ చదువుతున్నాడు. సమాచారం అందుకున్న ముషీరాబాద్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# 'దిమాగీ నక్సల్' పిల్ ఇచ్చా..
## వాళ్లంతా బయటకొచ్చారు - ప్రధాని మోదీ

**మొదటిపేజీ తరువాయి..** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విపక్ష నేతలపై మరోసారి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. తాను గతంలో ప్రయోగించిన 'దిమాగీ నక్సల్' పదాన్ని పునరుద్ఘాటిస్తూ, అది ఒక హోమియోపతి మాత్రలా పనిచేసి విమర్శకుల అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని వ్యాఖ్యానించారు. నిన్న ఢిల్లీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (ఎస్ఆర్‌సీసీ) శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, తన ప్రభుత్వ పాలనను, గత ప్రభుత్వాల పనితీరును పోల్చి చూపిస్తూ పదునైన విమర్శలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ఎర్రకోట నుంచి నేను చేసిన ప్రసంగం మీరు విని ఉండొచ్చు. నేను ఎర్రకోట నుంచి 'దిమాగీ నక్సల్' అనే ఒక హోమియోపతి పిల్ ఇచ్చాను. హోమియోపతి సూత్రాల ప్రకారం, చికిత్స ప్రారంభించినప్పుడు మొదట్లో వ్యాధి మరింత తీవ్రమవుతుంది. అదే హోమియోపతి స్వభావం" అని వివరించారు. "అదేవిధంగా, నేను 'దిమాగీ నక్సల్' పిల్ ఇవ్వగానే, దిమాగీ నక్సల్స్ ఒక్కొక్కరుగా బయటకు రావడం మొదలుపెట్టారు. ఈ వ్యాధిని ప్రోత్సహిస్తున్న వారి అసలు రంగును ఇప్పుడు ప్రజలు కూడా చూస్తున్నారు" అని అన్నారు. గతంలో దేశం ఎదుర్కొన్న సంక్షోభాలను నాటి ప్రభుత్వాలు ఎదుర్కొన్న తీరును ప్రధాని తీవ్రంగా విమర్శించారు. "నేను మీకు చాలా విషయాలు చెప్పాను. 'ఇదేంటి? ఇది 140 కోట్ల మంది ప్రజలున్న దేశం. ఇది చాలా సులభం. మోదీ కొత్తగా ఏం చేశారు?' అని కొందరు అనుకోవచ్చు. కానీ అది నిజంగా అంత సులభమా? నేను మిమ్మల్ని మరోసారి పాత రోజుల్లోకి తీసుకెళ్లాలనుకుంటున్నాను" అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. 2013 నాటి కేదార్‌నాథ్ విపత్తును ప్రస్తావిస్తూ.. "అప్పుడు యావత్ ప్రభుత్వం కకావికలమైంది. ఏం చేయాలో, ఎలా స్పందించాలో వారికి తెలియలేదు" అని గుర్తుచేశారు. అదే విధంగా 2008లో వచ్చిన ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని కూడా అప్పటి ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కోలేకపోయిందని విమర్శించారు. "2008లో బ్యాంకింగ్ సంక్షోభం వచ్చినప్పుడు, నాటి ప్రభుత్వం ఏళ్ల తరబడి ఆ సంక్షోభం చాటున దాక్కునే ప్రయత్నం చేసింది. దాన్ని ఎదుర్కొనే ధైర్యం కూడా వారికి లేదు. భారతదేశ మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ పతనం అంచుకు నెట్టబడింది" అని ఆయన పేర్కొన్నారు. తన ప్రభుత్వం ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ, వాటిని ఎలా ధైర్యంగా ఎదుర్కొన్నారో మోదీ వివరించారు. "మొదట ప్రపంచాన్ని స్తంభింపజేసిన కోవిడ్-19 మహమ్మారి వచ్చింది. ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలైంది. వాణిజ్యం, సరఫరా గొలుసులు ఆయుధాలుగా మారాయి. పశ్చిమాసియాలో సంక్షోభం తలెత్తింది. ప్రతీసారి 'ఇక భారత్ నిలబడదు' అని అన్నారు. నన్ను నా అతిపెద్ద ఆరాధకులు (విమర్శకులు) అయితే 'ఇప్పుడు మోదీ చిక్కుకున్నాడు, పడిపోయాడు, ఇక అతన్ని అణిచివేస్తారు' అని సంతోషించారు. కానీ, నా దేశ ప్రజల ఆశీర్వాదాలకు ఎంత శక్తి ఉందంటే, భారత్ విఫలం కావాలని కోరుకునే వారి ప్రతి కోరిక నెరవేరడం లేదు" అని మోదీ వ్యాఖ్యానించారు. 2013లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా మోదీ ఎస్ఆర్‌సీసీని సందర్శించారు. అప్పుడు విద్యార్థులను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగం 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు సోషల్ మీడియాలో బాగా ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు ప్రధాని హోదాలో అదే వేదికపై నుంచి ప్రసంగించడం గమనార్హం.

# 8 హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు..
### - జాబితా విడుదల చేసిన కేంద్రం

**మొదటిపేజీ తరువాయి..** దేశంలోని న్యాయవ్యవస్థలో కీలక నియామకాలు జరిగాయి. సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సుల మేరకు ఎనిమిది హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులను (సీజే) నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాల వివరాలను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. కొలీజియం సిఫార్సు చేసిన కొద్ది రోజులకే కేంద్రం వేగంగా స్పందించి ఈ నియామక ప్రక్రియను పూర్తి చేయడం గమనార్హం. నియామకాల వివరాల్లోకి వెళితే.. ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ వల్లూరి కామేశ్వర రావును పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. అదేవిధంగా బాంబే హైకోర్టుకు చెందిన జస్టిస్ రవీంద్ర వి. ఘుగే కలకత్తా హైకోర్టుకు నేతృత్వం వహించనున్నారు. ఛత్తీస్‌గఢ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్ అగర్వాల్‌ను రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహేష్ చంద్ర త్రిపాఠి బాంబే హైకోర్టు కొత్త సీజేగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియామకాల నేపథ్యంలో రాజస్థాన్ హైకోర్టు వ్యవహారం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ప్రకాశ్ శర్మపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా అసాధారణ రీతిలో తీవ్ర ఆరోపణలు చేయడంతో పెద్ద వివాదం చెలరేగింది. ఈ పరిణామాల తర్వాత ఇప్పుడు అక్కడ పూర్తిస్థాయి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజయ్ కుమార్ అగర్వాల్‌ను నియమించారు. మిగతా నియామకాలలో పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అశ్వనీ కుమార్ మిశ్రాను అదే కోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. ఒడిశా హైకోర్టుకు చెందిన జస్టిస్ కృష్ణ రామ్ మహాపాత్ర ఛత్తీస్‌గఢ్ హైకోర్టు సీజేగా, గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అల్పేష్ యశ్వంత్ కోగ్జే మధ్యప్రదేశ్ హైకోర్టు సీజేగా నియమితులయ్యారు. రాజస్థాన్ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ పుష్పేంద్ర సింగ్ భాటిని జమ్మూ & కాశ్మీర్, లడఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాలతో పలు హైకోర్టులలో న్యాయపాలన మరింత పటిష్ఠం కానుంది.

# ప్రయివేటీకరణ కథనాల పై క్లారిటీ ఇచ్చిన ఇస్రో

**మొదటిపేజీ తరువాయి..** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను ప్రైవేటీకరిస్తున్నారంటూ గత కొద్ది రోజులుగా మీడియాలో వస్తున్న ఊహాగానాలకు సంస్థ ఆదివారం పూర్తి స్థాయిలో తెరదించింది. ఇస్రోను ప్రైవేటీకరించే ఆలోచన లేదని, దేశ అంతరిక్ష ప్రయోగాలలో దాని ప్రాధాన్యం ఎప్పటికీ తగ్గదని స్పష్టం చేసింది. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేసింది. ఇస్రో భవిష్యత్ పాత్రపై కొన్ని మీడియా సంస్థలు అసత్యాలు, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నాయని, ఈ కథనాలు పూర్తిగా నిరాధారమైనవని ఇస్రో పేర్కొంది. "ఇస్రోను ప్రైవేటీకరించరు, దాని ప్రాముఖ్యాన్ని తగ్గించరు. అత్యాధునిక అంతరిక్ష పరిశోధనలు, సాంకేతిక అభివృద్ధి, వ్యూహాత్మక ప్రయోగాలు, అంతరిక్ష విజ్ఞానం, అన్వేషణ వంటి కీలక రంగాలలో ఇస్రో దేశానికి ప్రధాన సంస్థగా కొనసాగుతుంది" అని ఆ ప్రకటనలో తేల్చిచెప్పింది. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వెనుక ఉద్దేశం ఇస్రో పాత్రను తగ్గించడం కాదని, మరింత ఉన్నతమైన లక్ష్యాలపై దృష్టి సారించేలా చేయడమేనని వివరించింది. 2020లో ప్రారంభమైన సంస్కరణలు, 2023 భారత అంతరిక్ష విధానం ద్వారా దేశంలో బలమైన, ప్రపంచంతో పోటీపడగల అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమని తెలిపింది. దీనివల్ల ఇస్రో ప్రాధాన్యం తగ్గదని, భారత అంతరిక్ష పర్యావరణ వ్యవస్థ స్వరూపం, సామర్థ్యం విస్తరిస్తాయని పేర్కొంది. సాంకేతికంగా అభివృద్ధి చెందిన, పునరావృతమయ్యే పనులను పరిశ్రమలకు అప్పగించడం ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు, సిబ్బంది తమ సమయాన్ని అధునాతన పరిశోధనలు (ఆర్ అండ్ డీ), కొత్త తరం టెక్నాలజీలు, సంక్లిష్టమైన జాతీయ ప్రాజెక్టులపై కేంద్రీకరించగలరని ఇస్రో తెలిపింది. ఇది "ఇస్రో నేతృత్వంలోని జాతీయ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థ"కు నాంది పలుకుతుందని వివరించింది.

# హైదరాబాద్‌లో 'అహింసా స్థూపం'..
## ఆవిష్కరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్‌లో గణేశ్ నవరాత్రులు ప్రారంభం కాకముందే విషాదం చోటుచేసుకుంది. ముషీరాబాద్ లోని రాంనగర్ చౌరస్తాలో నిర్వహించిన 'గణేశ్ ఆగమన్' కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో బద్రీనాథ్ (19) అనే ఇంజినీరింగ్ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ముషీరాబాద్ లోని రాంనగర్ చౌరస్తాలో 'శ్రీ గణపతి యూత్ అసోసియేషన్' ఆధ్వర్యంలో వినాయక ఆగమన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో భక్తులు, యువకులు తరలివచ్చారు. అయితే, ఒక్కసారిగా జనం గుమిగూడటంతో తీవ్ర తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బద్రీనాథ్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. బద్రీనాథ్ స్వస్థలం ఆంధ్ర ప్రదేశ్‌లోని కడప జిల్లా. ఆయన ప్రస్తుతం హైదరాబాద్ రాంనగర్‌లోని గౌరీశంకర్ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తూ, అబిడ్స్‌లోని మెథొడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో బీటెక్ చదువుతున్నాడు. సమాచారం అందుకున్న ముషీరాబాద్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.



# ప్రమాదాలకు నిలయంగా మారిన రైల్వే ఓవర్ బ్రిడ్జి

- మరమ్మతుల పేరుతో కాలయాపన.. శాశ్వత పరిష్కారం ఎప్పుడు?
- అధికారుల నిర్లక్ష్యానికి మరో ప్రాణం బలికావాలా?

**బోనకల్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** బోనకల్ మండల కేంద్రంలోని జగ్గయ్య పేట–వైరా ప్రధాన రహదారిపై ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రయాణికుల పాలిట ప్రాణాంతకంగా మారుతోంది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ బ్రిడ్జిపై రహదారి దెబ్బతిని ఇనుప రాడ్లు బయటకు రావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు ఈ ప్రాంతం మృత్యువుకు ఆహ్వానం పలికేలా తయారైంది. చిత్రంలో కనిపిస్తున్న పరిస్థితి చూస్తే బ్రిడ్జి నిర్వహణపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. రహదారి కింద ఉన్న ఇనుప చువ్వలు బయటకు వచ్చి, భారీ గుంతలు ఏర్పడి, ప్యాచ్‌వర్క్‌లు ఊడిపోయి ప్రమాదకరంగా మారినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికే ఈ బ్రిడ్జికి పలుమార్లు మరమ్మతులు చేపట్టినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేయడం.. కొద్దిరోజులకే మళ్లీ రోడ్డు దెబ్బతినడం.. తిరిగి తాత్కాలిక పూడికలు వేయడం అనే తంతు ఎన్నాళ్లు కొనసాగిస్తారని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మరోవైపు బ్రిడ్జికి ఇరువైపులా సరైన రక్షణ కంచెలు, రింగులు, డివైడర్లు, హెచ్చరిక సూచికలు లేకపోవడం ప్రమాద తీవ్రతను మరింత పెంచుతోంది. గతంలో ఇదే ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో విలేకరి మంద సత్యానందం మృతి చెందడం ప్రజల మనసుల్లో ఇప్పటికీ విషాదాన్ని మిగిల్చింది. ఒక ప్రాణం పోయిన తర్వాత కూడా అధికారులు కళ్లు తెరవకపోతే మరో ప్రాణం పోయే వరకు వేచి చూస్తారా? అని ప్రజలు నిలదీస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితులు ఏర్పడిన తర్వాత కూడా అధికారులు స్పందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత హడావుడిగా స్పందించడం కాదు.. ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడమే అధికారుల బాధ్యత అని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు తాత్కాలిక మరమ్మతులతో చేతులు దులుపుకోకుండా,



బ్రిడ్జిని పూర్తిస్థాయిలో పరిశీలించి నాణ్యమైన శాశ్వత మరమ్మతులు చేపట్టాలని, ఇరువైపులా రక్షణ ఏర్పాట్లు, డివైడర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని మండల ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.“ఇంకో ప్రాణం పోయే వరకు అధికారులు మేల్కొనరా?” అనే ప్రశ్న ప్రస్తుతం బోనకల్ ప్రజల నుంచి గట్టిగా వినిపిస్తోంది.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో తెలంగాణ వినాశనం

## - మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధ్వజం

**ఖమ్మం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లా, వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన పల్లెల్లో విధ్వంసం పడకేసిన పారిశుధ్యం పట్టించుకోని ప్రభుత్వంపై నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అబద్ధపు హామీలు, దొంగ గ్యారెంటీలను నమ్మి అధికారంలోకి తెచ్చినందుకు ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, గత కేసీఆర్ ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధి పండుగలా సాగితే, నేడు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు.కేసీఆర్ నాయకత్వంలో గడిచిన పదేళ్లలో ప్రతి పల్లెకు కాళేశ్వరం, మిషన్ భగీరథ ద్వారా నీరు అందిస్తే, నేడు పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. సాగునీరు అందక, కరెంట్ కోతలతో రైతులు విలవిలలాడుతున్నారు.కేసీఆర్ హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తే, నేడు 7 గంటలు కూడా సరిగా ఇవ్వడం లేదు. యూరియా, ఎరువుల కోసం యాప్‌ల పేరుతో రైతులను ఐడీలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీల చుట్టూ తిప్పుతూ గోస పెడుతున్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుండా దగా చేశారు.ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు కేసీఆర్ రూపకల్పన చేసిన సీతారామ ప్రాజెక్టు పనులను 90 శాతం పూర్తి చేస్తే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం లైనింగ్ పనులను కూడా సరిగా చేయకపోవడంతో కాలువలు గండిపడుతున్నాయి. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాలను పక్కనబెట్టి పక్క రాష్ట్ర ప్రయోజనాలకు లబ్ధి చేకూరుస్తున్నారు.రూ. 2,500 మహాలక్ష్మి



పథకం, రూ. 4,000 ఆసరా పింఛన్లు, నిరుద్యోగ భృతి, ఆటో డ్రైవర్లు, రైతు కూలీలకు ఇస్తామన్న రూ. 12,000 ఆర్థిక సాయం ఏదీ అమలు కాలేదు. స్కూళ్లు, కాలేజీలు, ఉచిత బస్సు ప్రయాణం పేరుతో సమస్యలు సృష్టించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, కేసీఆర్ అంటే ఒక శక్త్యంశ అని, త్వరలోనే ప్రజల తరఫున కేసీఆర్ సింహంలా తిరగబడి కాంగ్రెస్ దొంగ గ్యారెంటీలను ఎండగడతారని హెచ్చరించారు. బీఆర్ఎస్ శ్రేణులంతా సంఘటితంగా ఉండి కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, ఆర్ జేసి కృష్ణ, లకావత్ గిరిబాబు, మనీషా లక్ష్మి , కూరాకుల నాగభూషణం, కళావతి, కృష్ణార్జున రావు తదితరలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా 1000 రోజుల ప్రజా పాలన వేడుకలు





**ఇల్లందు, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటై 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ఇల్లందు నియోజకవర్గంలో 1000 రోజుల ప్రజా పాలన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇల్లందు మున్సిపాలిటీ మార్కెట్ యార్డ్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ.. కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో పేదలకు జరుగుతున్న మేలు బీఆర్ఎస్ పార్టీకి కనబడటం లేదా అని ప్రశ్నించారు. వంటా వార్పు, ధర్నాల పేరుతో బీఆర్ఎస్ పార్టీ సర్కస్ చేస్తోందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు. తమ నియోజకవర్గంలో 800 కోట్లతో రోడ్లు, బ్రిడ్జిలు, అంతర్గత రహదారుల అభివృద్ధి పనులు చేపట్టామని, అర్హులైన పేదలందరికీ నిర్విరామంగా సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గానికి 4500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, మరో 2000 ఇవ్వబోతున్నామని, లక్ష కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. గత 10 ఏళ్లలో మాజీ ఎమ్మెల్యే ఇల్లందుకు ఏం చేశారని, సీతారామ జలాలు తెచ్చారా, బొగ్గు బావులు తెచ్చారా అని ప్రశ్నించారు. సీతారామ జలాలు ఇస్తానని చెప్పి తనకు బీఆర్ఎస్ కండువా కప్పి నీళ్లు ఇవ్వకుండా మోసం చేసిన ఘనత గత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో 5 మండలాలను సీతారామ జలాలతో సస్యశ్యామలం చేస్తానని, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ చైర్మన్ దొడ్డా కిరణ్ మిత్రా, ఆత్మా కమిటీ చైర్మన్ మంగీలాల్ నాయక్, బయ్యారం మాజీ సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోళ్ల సూర్యం, జూలకంటి సీతారాంరెడ్డి, లక్కినేని శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో నిరంకుశ పాలన కొనసాగుతోంది

## - బీజేపీ మండల అధ్యక్షుడు మనెయ్య




**షాబాద్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని నిరంకుశ పాలన కొనసాగిస్తోందని బీజేపీ మండల అధ్యక్షుడు మనెయ్య ఆరోపించారు.భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయానికి ర్యాలీగా వెళ్తున్న బీజేపీ, బీజేవైఎం కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. హిందూ వ్యతిరేక ధోరణిని వీడి సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.హిందువులు పండుగలు నిర్వహించుకునేందుకు అనుమతుల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. నిజాం నిరంకుశ పాలనను ఎలా అంతం చేసి తెలంగాణకు విమోచనం కల్పించామో, అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా గద్దె దింపుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూతురు మహేందర్, గూడెం రమేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు లింగాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జపాన్ సంయుక్త పరిశోధన కార్యక్రమానికి ఎంపికైన పినపాక కు చెందిన సిరి చందన



**పినపాక, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :**
విజయవాడ ఎంబెడెడ్ సిస్టమ్స్‌లో ఎంటెక్ అభ్యసిస్తున్న పినపాక మండల కేంద్రానికి చెందిన సిరి చందన ప్రతిభతో అంతర్జాతీయ స్థాయిలో అరుదైన అవకాశాన్ని దక్కించుకుంది. జపాన్‌తో కలిసి నిర్వహిస్తున్న జాయింట్ రీసెర్చ్ ప్రోగ్రామ్‌కు పరిశోధకురాలిగా ఎంపికైంది. ఈ పరిశోధన కార్యక్రమంలో భాగంగా ఆమెకు సుమారు రూ.1.40 లక్షల స్టైపెండ్ లభించనుంది.ఈ అవకాశాన్ని సాధించడంలో కేఎల్ యూనివర్సిటీ, విజయవాడకు చెందిన గైడ్ డా. వెంకట రత్నం అందించిన నిరంతర సహకారం, మార్గదర్శకత్వం కీలకంగా నిలిచాయి. ఆమె కష్టపడి పనిచేసే స్వభావం, పట్టుదల, ఎన్ని సవాళ్లు ఎదురైనా వెనుకడుగు వేయని నైజం ఈ విజయానికి కారణమయ్యాయని ఆమె తల్లిదండ్రులు ఊటుకూరి వెంకటేశ్వరరావు, రాధా తెలిపారు.జపాన్‌తో చేపట్టనున్న సంయుక్త పరిశోధన కార్యక్రమంలో ఆమె ప్రతిభను చాటుకోవాలని, పరిశోధన విజయవంతంగా సాగి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవకాశాలు అందుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

# వివేకానంద పొదుపు సంఘం చేయూత

**మృతుడు సతీష్ కుటుంబానికి రూ.1.20 లక్షల ఆర్థిక సాయం అందచేత**



**షాబాద్, సెప్టెంబర్ 06, నేటి శుభోదయ :** ఇటీవల షాబాద్‌లో మృతి చెందిన మలగల్ల సతీష్ కుటుంబానికి షాబాద్ వివేకానంద పొదుపు సంఘం అండగా నిలిచింది. సతీష్ సంఘ సభ్యుడిగా ఉండటంతో ఆయనకు వర్తించే సంఘ బీమా సొమ్ము రూ.1,20,000లను కుటుంబ సభ్యులకు అందజేశారు.సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, కష్టకాలంలో వారి కుటుంబాలకు అండగా నిలవడమే సంఘం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులోనూ సభ్యులకు అవసరమైన సమయంలో తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దర్పల్లి రవీందర్ గౌడ్, పాలకమండలి సభ్యులు ఎగురి మల్లికార్జున్, కమ్మరి రజనీకాంత్, గంధం గౌరీశ్వర్, తమ్మలి గౌతమ్, జగదీష్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ గ్రామపంచాయతీ వద్ద బిఆర్ఎస్ పార్టీ నిరసన



**సంగారెడ్డి, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ గారి ఆదేశాల మేరకు వెంకటాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అదే రకంగా గ్రామంలో ప్రతి డోర్ టు డోర్ తిరుగుతూ రేవంత్ రెడ్డి గారు ఇచ్చినటువంటి 420 హామీలు వాటిలో ఇప్పటివరకు అమలు చేయనటువంటి పెండింగ్ లో ఉన్న హామీలను మన గ్రామానికి రావలసినటువంటి బాకీ ఉన్న హామీలను బాకీ కార్డులను ప్రతి డోర్ టు డోర్ పంపిణీ చేయడం జరిగింది అనంతరం గ్రామపంచాయతీ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాజీ జిల్లా డైరెక్టర్ నగేష్ కురుమ మాట్లాడుతూ వన్ టైం రేవంత్ రెడ్డి గారు మీకున్న రెండు సంవత్సరాల కాల పరిధిలో మీరు ఇచ్చినటువంటి 420 హామీలను అమలు చేయాలని ఎందుకంటే మీరు ఏది చేసిన వన్ టైం మాత్రమే చేస్తారు వన్ టైం జెడ్పిటిసి వన్ టైం ఎమ్మెల్సీ వన్ టైం ఎమ్మెల్యే వన్ టైం ఎంపీ వన్ టైం ముఖ్యమంత్రి కావున ఇక ముందు ఏ పదవి కూడా మీరు చేయలేరు కాబట్టి మీకున్న ఈ రెండు సంవత్సరాల కాల పరిధిలో మీరు ఇచ్చినటువంటి 420 హామీలను వెంటనే నెరవేర్చాలని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల యువత మాజీ అధ్యక్షులు నరేష్ గౌడ్, బీసీ సెల్ మండల మాజీ ఉపాధ్యక్షులు సిహెచ్ బాబుజి, గ్రామపంచాయతీ మెంబర్లు దండే నవీన్, మల్లగారి యోహాన్, మన్నె మధు, గ్రామ మాజీ పార్టీ అధ్యక్షులు కొత్త గొల్ల మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ సోలాపూర్ శంకర్, గ్రామ పార్టీ నాయకులు దుర్గం పోయిని పెద్ద పోచయ్య, కుదైగారి సలీం, కవిలే యాదగిరి, బరురి మాణిక్యం, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## జహీరాబాద్–బడెంపేట పాదయాత్రకు ఘనంగా సంఘీభావం



**సంగారెడ్డి, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** జహీరాబాద్ నుండి బడెంపేట వరకు కొనసాగిన పాదయాత్రకు దారి మధ్యలో ష.బ్ర.108 వీరేశ్వర శివాచార్య మహాస్వామి ధనసిరి ఆధ్వర్యంలో ఘనంగా సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా జహీరాబాద్ యువజన నాయకులు శ్రీ సురేష్ షెట్కర్ ఆధ్వర్యంలో పాదయాత్రలో పాల్గొన్న వారికి పండ్లు, పాలు, మంచినీరు పంపిణీ చేశారు. పాదయాత్రికులకు అవసరమైన సేవలు అందిస్తూ కార్యక్రమానికి తమ మద్దతును తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం సలహాదారులు అన్మిశెట్టి జయప్రకాశ్, యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్, వీరేశం, చంద్రకాంత్, నీలకంఠప్ప, గుణాకర్, మల్లేశం, రోహిత్, శివరాజ్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.పాదయాత్రికులకు సేవ చేయడం ద్వారా సమాజ ఐక్యత, భక్తి భావం, పరస్పర సహకారాన్ని చాటిచెప్పారని నిర్వాహకులు తెలిపారు.

## ఊకే శిరీష కు న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటం ఆగదు అంటున్న ఆదివాసి హక్కుల పోరాట సమితి



**ఇల్లందు, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మరియు ఆదివాసి 9 తెగల ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో మహబూబాద్ జిల్లా, పాకాల కొత్తగూడా మండల పరిధిలోని మడగుడం గ్రామం నుండి స్వర్గీయ కుమారి ఊకేశిరీష( నర్సు ) స్వగ్రామం సౌటెగుడం, ములకలపల్లి మండలం, భద్రాద్రి జిల్లా వరకు పాదయాత్రకు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తుక్కుగూడ ప్రైమ్ కేర్ హాస్పిటల్ లో అత్యంత కిరాతకంగా క్రూరంగా హత్య అత్యాచారం గావించబడ్డ మృతురాలు కుటుంబానికి ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మరికొద్ది సమయంలో ఈ రోజు పాదయాత్ర కొనసాగుతుంది. అని ఆదివాసి సంఘాలు తెలియజేశారు.

## సర్ (SIR) నోటీసుకు స్పందించి బిఎల్ఓకు తగిన పత్రాలు అందజేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్టెంట్ అభ్యర్థి పులిమామిడి రాజు



**సంగారెడ్డి, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** సదాశివపేట: SIR నోటీసుకు స్పందించి సంబంధిత పత్రాలను బిఎల్ఓకు అందజేసి తన ఓటు వివరాలను పక్కాగా చేసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు.సదాశివపేట పట్టణంలోని గురునగర్ కాలనీలో 10వ వార్డుకు చెందిన అంగన్వాడి టీచర్ బిఎల్ఓ శ్రీరాముల జయశ్రీ తనకు అందిన సార్ నోటీసుకు సంబంధించిన అవసరమైన పత్రాలను పులిమామిడి రాజు సమర్పించారు.ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ సార్ నోటీసులు అందిన ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, బిఎల్ఓలు సూచించిన సంబంధిత పత్రాలను సమయానికి సమర్పించి తమ ఓటు వివరాలను పక్కాగా చేసుకోవాలని సూచించారు.15 సంవత్సరాల వయస్సు తేడా ఉన్న తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాల్లో అవసరమైన సందర్భాల్లో 2002 సంవత్సరానికి సంబంధించిన సార్ డేటా పత్రాలతో పాటు ఆధార్ కార్డు, ప్రభుత్వం ఆమోదించిన ఏదైనా గుర్తింపు లేదా సంబంధిత పత్రాన్ని సమర్పించాలని తెలిపారు.అదేవిధంగా 40 సంవత్సరాలు పైబడిన వారు, వయస్సు ఎక్కువగా ఉన్న ఓటర్లు 2002 సంవత్సరానికి సంబంధించిన సార్ డేటా లిస్టును సమర్పించాలని సూచించారు. తండ్రి పేరు, ఇంటిపేరు (సర్‌నేమ్) తదితర వివరాల్లో తప్పులు ఉన్నవారు, అలాగే యువత తమకు సంబంధించిన సరైన పత్రాలను బిఎల్ఓలకు అందజేసి ఓటు వివరాలను సరిచేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎవరైనా సార్ నోటీసుకు సంబంధించి సందేహాలు ఉంటే, తమ ఎన్యూమరేషన్ ఫామ్ పైభాగంలో ముద్రించిన బిఎల్ఓ పేరు, ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. అలాగే తమకు అందిన నోటీసులో కూడా బిఎల్ఓ ఫోన్ నంబర్‌తో పాటు పత్రాలు సమర్పించాల్సిన తేదీ, సమయం పొందుపరిచి ఉంటాయని చెప్పారు.కావున ఓటర్లు తమకు అందిన నోటీసును జాగ్రత్తగా పరిశీలించి, అందులో పేర్కొన్న తేదీలోపు అవసరమైన పత్రాలతో బిఎల్ఓ కు సమర్పించాలని, 18సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లు ఫామ్ 6 ద్వారా మీసేవలో అప్లై చేసుకోవాలని పులిమామిడి రాజు సూచించారు.ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు సార్ ప్రక్రియలో భాగంగా బిఎల్ఓలకు సహకరించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత బిఎల్ఓలను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని సంగారెడ్డి నియోజక వర్గ ప్రజలకు పులిమామిడి రాజు విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో వారి మిత్రులు బగిలి విష్ణు, నర్సింలు, షకీల్, రాము, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల భక్తుల కోసం డార్మెంటరీ నిర్మాణం

- **గోదావరి పుష్కరాల భక్తుల కోసం డార్మెంటరీ నిర్మాణం**
- **భద్రాచలంలో రూ.1.50 కోట్ల వ్యయంతో డార్మెంటరీ నిర్మాణానికి భూమిపూజ.**
- **భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలి: కలెక్టర్ అంకిత్.**





**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** వచ్చే ఏడాది 2027 జూన్–జూలై నెలల్లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం డార్మెంటరీ హాల్ నిర్మిస్తున్నట్లు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు.గోదావరి పుష్కరాల సందర్భంగా భద్రాద్రి జిల్లాలోని దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామివారి ఆలయానికి దేశ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులకు వసతి సౌకర్యం కల్పించేందుకు దేవాదాయ–ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భద్రాచలంలోని అమ్మ సత్రం ప్రాంతంలో రూ.1.50 కోట్ల వ్యయంతో డార్మెంటరీ జీ+1 భవనం నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.ఈ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతాల్లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని, ముఖ్యంగా భద్రాచలం పుణ్యక్షేత్రానికి దేశవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.భక్తులకు కనీస వసతులు కల్పించాలనే ఉద్దేశంతో వారి వసతి కోసం దేవాదాయ శాఖ తరఫున డార్మెంటరీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పుష్కరాల పనులపై పది రోజులకు ఒకసారి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని, అధికారులు దీనిని గమనించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఘాట్ నిర్మాణ పనులను ఇరిగేషన్ శాఖ అధికారులు, తాగునీటి సరఫరా పనులను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, రహదారి పనులను ఆర్అండ్‌బీ శాఖ అధికారులు చేపట్టి ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.పుష్కర పనులు వేగంగా పూర్తి చేయాలిఅనంతరం భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే గోదావరి పుష్కరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.గోదావరి పరివాహక ప్రాంతాల్లో చేపట్టిన ఘాట్ నిర్మాణాలతో పాటు డార్మెంటరీ నిర్మాణ పనులను కూడా సకాలంలో, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏడు జిల్లాల్లో గోదావరి పుష్కర పనులు కొనసాగుతున్నాయని, ముఖ్యంగా భద్రాచలంలో జరుగుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఈఓ దామోదర్, సర్పంచ్ పూనం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు రమణ, కారం దుర్గారావు, వాణి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలి



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** సోమవారం భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమాలకు అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.గిరిజనులు, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులను అందజేయాలని వారు సూచించారు. సంబంధిత యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లోని సమావేశ మందిరాల్లో తప్పనిసరిగా హాజరుకావాలని పేర్కొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, వాటిపై తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లోనూ ప్రజావాణి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# హామీలు ఎక్కడ..?

- **బాకీ కార్డులతో బీఆర్ఎస్ బాట**
- **మాజీ కార్పొరేటర్ గద్దె బాబు ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ**



**పినపాక, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాలతో జీడబ్ల్యూఎంసీ 17వ డివిజన్ పరిధిలోని బొల్లికుంట, వసంతాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.మాజీ కార్పొరేటర్ గద్దె బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయలేదని ఆరోపిస్తూ 'బాకీ కార్డులు' ఇంటింటికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గద్దె బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా విలీన గ్రామాల్లో స్థానిక సమస్యలపై నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, విద్యుత్, బస్తీ దవాఖాన తదితర సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి బాకీ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్, గ్రామ స్థాయి నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో పారిశుద్ధ్య విభాగంలో అడుగు అడుగున అవినీతి పర్వమే..?

- **ఫిర్యాదులు వచ్చినా చర్యలు నామమాత్తమే మరి**
- **కాసులు ఇస్తేనే పూర్తి హాజరు అంటా**




**ఖమ్మం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :**
ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య విభాగం ఎంతో కృషి చేస్తుందని ఒకవైపు అధికారులు చెబుతుంటే మరోవైపు చూస్తే పారిశుద్ధ్య విభాగంలో అడుగు అడుగున అవినీతి పర్వమే రాజ్యమేలుతుందనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తుంది. ఇటీవల జరిగిన పలు సంఘటనలు రుజువుగా నిలుస్తున్నాయి. పారిశుధ్య జవాన్లతో కుమ్మక్కైన శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పారిశుధ్య కార్మికుల నుంచి కాసులు వసూలు చేయడం బహిరంగ రహస్యమే. కొందరు జవాన్లకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అంటే పారిశుధ్య పర్యవేక్షకులుగా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడంతో వారు అవినీతికి బరితెగిస్తున్నట్లు ఆరోపణలు వినిపించడం షరా మాములుగా చెప్పక తప్పదు. ఒక ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహిళా జవాన్లపై అసభ్యకర వ్యాఖ్యలు చేశాడు. అప్పటి పాలకవర్గం చివరి రోజుల్లో ఈ సంఘటన జరగగా అప్పటి మేయర్ మేడమ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేయగా దానిని బుట్ట దాఖలు చేశారు. ఇప్పటికీ ఆ శానిటరీ ఇన్‌స్పెక్టర్ తన విధుల్లోనే కొనసాగుతున్నాడు.

**- కాసులు ఇస్తేనే పూర్తి హాజరు**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య కార్మికులు నిత్యం పనిచేస్తున్న వారు పైసలు ఇస్తేనే పూర్తి స్థాయి హాజరు వేస్తామని కొందరు జవాన్లు కాసులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వాటిని కొందరు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లకు పంచుతున్నట్లు సమాచారం. కార్మికుల హాజరును జవాన్లు పరిశీలించి శానిటరీ ఇన్‌స్పెక్టర్ లకు అందజేస్తారు. ఇక్కడే అసలు మతలబు జరుగుతుంది. వారు ఇచ్చిన నివేదిక ప్రకారమే పారిశుధ్య కార్మికులకు వేతనాలు అందుతాయి. దీంతో నెలరోజులు పనిచేసిన పైసలు సమర్పించు కోవాల్సిందే లేకుంటే పనికి రాలేదు అని చూపెడతారు. అలాగే పనులకు గైర్హాజరైన సొమ్ములు సమర్పిస్తే విధులకు వస్తున్నట్లు చూపెడతారు. కొందరు పర్మినెంట్ పారిశుధ్య కార్మికులు తాము విధులకు హాజరు కాకుండా వేరే వ్యక్తులకు కొంత కాసులు చెల్లించి విధులకు పంపిస్తే జవాన్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కాసులు తీసుకొని చూసి చూడనట్లు వదిలేస్తుంటారు. కార్పొరేషన్ కార్యాలయంలోని పారిశుధ్య విభాగంలో ఎంత మంది పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారో కూడా తెలియని పరిసితి ఉందంటే, అవినీతి ఎంత సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. కొంతమంది పర్మినెంట్ ఉద్యోగులు ఇంతవరకు తమ మొహం చూపించడం లేదని విమర్శలు ఉన్నాయి.

**- సెక్షన్ ఉద్యోగులు సహకారంతోనే**

ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలోని ఎస్టాబ్లిష్మెంట్ విభాగంలో సి– 1 సెక్షన్ ద్వారానే కార్మికుల హాజరును బట్టి వేతనాలు అందుతాయి. అయితే ఇక్కడి ఉద్యోగుల సహకారంతోనే పారిశుధ్య జవాన్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అవినీతి దందా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కార్మికులు పేరు మార్పిడి తదితర విషయాల్లో భారీ ఎత్తున సొమ్ములు చేతులు మారడంతో గతంలో వరంగల్ నుంచి విజిలెన్స్ అధికారులు వచ్చి విచారణ నిర్వహించారు.

**- క్లీనప్ ఖమ్మం యాప్ పూర్తి స్థాయిలో వస్తేనే**

క్లీనప్ ఖమ్మం యాప్ పూర్తి స్థాయిలో అమలవుతే పారిశుద్ధ్య విభాగంలో జవాన్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ల అవినీతికి అడ్డుకట్ట పడుతుందని కార్పొరేషన్ అధికారులు పేర్కొంటున్నారు. ఈ యాప్ ద్వారా ఎవరు ఎక్కడ పనిచేస్తున్నది, ఎంత మేర పని జరుగుతున్నది కార్పొరేషన్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ ద్వారా తెలుసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం 10 డివిజన్లలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని త్వరలోనే అన్ని డివిజన్లు అనుసంధానం చేస్తామని తెలిపారు. ఈ యాప్‌తో పారిశుధ్య విభాగంలో అవినీతిని పూర్తిగా నిర్మూలిస్తామని చెప్పడం గమనార్హం.

# ఆంజనేయ స్వామి దేవాలయానికి నూతన బోరు ఏర్పాటు



**ఇల్లందు, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** టేకులపల్లి మండలం మోదుగుల గూడెం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ పరిధిలో భక్తులు తాగునీటి సమస్య ఇబ్బందులు ఉండకూడదని నూతన బోరు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ చింత కళ్యాణ్. మరియు పంచాయతీ సెక్రెటరీ సంజీవరావు. పూనేం వెంకటేశ్వర్లు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికలముందు ఇచ్చిన హామీల్లో నిరసనలో భాగంగా BRS మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు



**సంగారెడ్డి, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** (1000రోజులు /33నెలలు) అయినా సందర్భంగా మాజీ మంత్రి ,BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ KTR పిలుపు మేరకు సంగారెడ్డి శాసనసభ్యులు శ్రీ, చింతప్రభాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమలలో బాగంగా ఈరోజు ఇశ్రీతాబాద్ గ్రామంలో మాజీ గ్రామ సర్పంచ్ కోడూరి రాములు ఆధ్వర్యంలో జరిగినటువంటి. కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు పాల్గొన్నారు. ఇసంధసర్భంగా మాట్లాడుతూ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం లోనికి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిందేమి లేదన్నారు గత ప్రభుత్వం హయాంలో గౌరవ మాజీ ముఖ్యమంత్రి KCR అనేక సంక్షేమ పథకాలు చేపట్టారు అని కొనియాడారు వ్యవసాయరాంగానికి పెద్ద పిట వేసి పల్లెల అభివృద్ధి కోసం, త్రాగునిరు, గ్రామ పరిశుద్యం, మహిళల అభివృద్ధి, విషయంలో వెనుకంజ వేయలేదన్నారు ఇంటింటికి గ్యారంటీ కార్డులు, పంచుతూ చీపురుతో రోడ్లు ఊడ్చి నిరసనతెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్యనాయకులు SK బాబుమియా రాహుఫ్ మోబిన్ రఫీ సమాద్ షఫీ మసూద్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# కేశంపేట మండల ఆర్యవైశ్య సంఘానికి నూతన కార్యవర్గం

- **అధ్యక్షుడిగా వీరమల్ల సంతోష్ కుమార్ గుప్త ఏకగ్రీవ ఎన్నిక**



**కేశంపేట, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** కేశంపేట మండల ఆర్యవైశ్య సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు సమాజ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా వీరమల్ల సంతోష్ కుమార్ గుప్త, ప్రధాన కార్యదర్శిగా పాలాది శ్రీనివాస్ గుప్త, కోశాధికారిగా ఇరువేంటి రాఘువేంద్ర గుప్త ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా పి. నాంపల్లి సంతోష్ గుప్త, గంప రాజేష్ గుప్త, కార్యదర్శిగా చందా అనిల్ గుప్త, సోషల్ మీడియా కన్వీనర్‌గా కండే ఆంజనేయులు గుప్తలను ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులు, పలువురు సలహాదారులను కూడా ఎంపిక చేశారు.నూతన కార్యవర్గం సంఘ సభ్యుల సమస్యలను పరిష్కరించడంతో పాటు సమాజ సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సభ్యులు ఆకాంక్షించారు. సంఘ ఐక్యత, అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ సేవాభావంతో పనిచేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఎన్నికల కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గంప శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించగా, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి



**ఏన్కూరు, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ఏన్కూర్ మండల పరిధిలోని కేసు పల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మంగ్యా (48 ) శనివారం రాత్రి మృతి చెందారు. మంగ్యా గత 20 ఏళ్లుగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పనిలో ఎక్కడ రాజీ పడకుండా బాధ్యతతో పని చేసే వారిని పలువురు అధికారులు గుర్తు చేసుకున్నారు.మంగ్యా గుండెపోటుతో మృతి చెందటం బాధాకరమని పలువురు అధికారులు పేర్కొన్నారు. ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకత్వం బాధ్యతలు ప్రస్తుతానికి నిర్వహిస్తున్నారు. ఉపాధి హామీ కూలీలకు ఏ సమస్య వచ్చిన పరిష్కారం కోసం ఎప్పుడు ముందు ఉండేవారని గ్రామంలోని పలువురు గుర్తుచేసుకున్నారు.మంగ్యా మృతి పట్ల అధికారులు ,రాజకీయ నాయకులు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని , సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# ఆదిదేవుడు గణేషుని ఆశీస్సులతో సకలజనావళికి శ్రీరామరక్ష

- **46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**
- **పాతపాల్వంచలో జరిగిన గణేషుని కర్రపూజల్లో పాల్గొన్న విమలాదేవి**



**ఖమ్మం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ఆదిదేవుడు గణేషుని ఆశీస్సులే సకలజనావళికి శ్రీరామరక్ష అని కొత్తగూడెం కార్పొరేషన్, పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ మండపాల నిర్మాణానికి జరిగే కర్రపూజల్లో ఆమె పాల్గొన్నారు. ఆదివారం పాతపాల్వంచలోని ఆంజనేయస్వామి గుడి వద్ద, పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా, గౌండ్ల బజార్ లో, సాయినగర్ లలో జరిగిన పూజల్లో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పాల్గొని మాట్లాడుతూ ప్రజలు తాము చేపట్టే పనులకు ఎలాంటి విఘ్నం కలగకుండా గణేషుని పూజిస్తారన్నారు. నిత్యం గణపతిని పూజిస్తే అన్ని శుభాలే జరుగుతాయని అన్నారు. గణపతి పూజలను నియమనిష్ఠలతో పూజించాలని, నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, గణేష్ నవరాత్రి మహోత్సవ నిర్వాహకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ఎంపీ ని సన్మానించిన బిజెపి నాయకులు



**ఏన్కూర్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** అత్యాచారానికి గురై హత్య గావించబడిన ములకలపల్లి మండలానికి చెందిన నర్సింగ్ విద్యార్థిని శిరీష కుటుంబాన్ని పరామర్శించి వస్తున్న నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు జోడే నరేష్ ను ఏన్కూర్ మండల బిజెపి నాయకులు ఆపి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొవ్వూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శాలువతో సన్మానించారు. నిజామాబాద్ ఎంపీ బోడే నరేష్ముందుగా అంబేద్కర్, కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏన్కూరు మండల బిజెపి నాయకులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నిజామాబాద్ ఎంపీ పలువురును ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు వాసం శ్రీకాంత్, బిజెపి పార్టీ మండల నాయకులు మోరబోయిన కృష్ణ, దర్గయ్య పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా కె. రాఘవరావు

**ఏన్కూరు, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** విద్యారంగంలో మూడు దశాబ్దాలుగా విశిష్ట సేవలందిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న జడ్.పి.హెచ్.ఎస్ ఏన్కూరు పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు కె. రాఘవరావు కు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయనను జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి సత్కరించారు.కె. రాఘవరావు 1996 నవంబర్ 14న ఏన్కూరు మండలంలోని ఎంపీ యు పి ఎస్ రాయ మాధారం పాఠశాలలో ఎస్ జి బి టిగా తన ఉపాధ్యాయ వృత్తిని ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ ఎస్ రాజలింగాలలో సేవలందించారు. 2002 నవంబర్ 1న ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది జడ్.పి.హెచ్.ఎస్ తిమ్మారావుపేటలో విధులు నిర్వహించారు. తదనంతరం జడ్.పి.హెచ్.ఎస్ ముచ్చర్ల జస్తిపల్లి, జడ్.పి.హెచ్.ఎస్ జూలూరుపాడు పాఠశాలల్లో సేవలందించి ప్రస్తుతం జడ్పీ హెచ్ఎస్ ఏన్కూరులో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా కొనసాగుతున్నారు.విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు, విద్యాబోధనలో నూతన పద్ధతులను అనుసరిస్తూ ఉత్తమ ఫలితాల సాధనకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. మొత్తం





30 వత్సరాల సుదీర్ఘ ఉపాధ్యాయ సేవల్లో 6 సంవత్సరాలు ఎస్ జి బి టిగా, 24 సంవత్సరాలు స్కూల్ అసిస్టెంట్‌గా సేవలందించారు. ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. కె. రాఘవకు పలువురు అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హామీ అమలు చేయాలని డిమాండ్

## - ఆటో కార్మికుల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ

**ఖమ్మం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :**
ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపుతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం నియోజకవర్గంలో ఆటో కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు సత్తార్ మియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బిఆర్ టియు జిల్లా నాయకులు పాషా, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్ ,మాజీ కార్పొరేటర్ మక్బూల్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ 12,000 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయకుండా ఆటో కార్మికులను మోసం చేసిందని వారు ఆరోపించారు. ఇప్పటికే మూడు సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో, ప్రతి ఆటో కార్మికుడికి మూడు సంవత్సరాలకు కలిపి రూ 36,000 బకాయి పడిందని, ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో కార్మికుల ఆదాయం గణనీయంగా తగ్గిపోయి, అనేక ఆటో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని వారు అన్నారు. ఆటోలకు తీసుకున్న ఫైనాన్స్ వాయిదాలు చెల్లించలేక, మరోవైపు పిల్లల స్కూల్ ఫీజులు కూడా చెల్లించలేక ఆటో కార్మికులు తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో 215 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు చోటుచేసుకున్నాయని వారు పేర్కొన్నారు. ఆటో కార్మికుల కుటుంబాల్లో విషాదం నెలకొన్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనలకు ప్రభుత్వం బాధ్యత వహించి, ఆత్మహత్యలకు పాల్పడిన ఆటో కార్మికుల బాధిత కుటుంబాలకు తగిన పరిహారం అందించి, వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.




**గతంలో ఆటో కార్మికులకు అండగా పువ్వాడ అజయ్ కుమార్**

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పటి రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా పువ్వాడ అజయ్ కుమార్ ఆటో కార్మికుల సంక్షేమం కోసం కీలక నిర్ణయాలు తీసుకున్నారని వక్తలు గుర్తు చేశారు. ముఖ్యంగా ఆటో కార్మికులపై ఉన్న రోడ్ ట్యాక్స్‌ను రద్దు చేసిన ఘనత కేసి ఆర్, పువ్వాడ అజయ్ కుమార్ దేనని అన్నారు.ప్రభుత్వాలు మారినప్పుడు గత ప్రభుత్వాల కంటే మెరుగైన సంక్షేమం, సౌకర్యాలు కల్పించాల్సిన పాలకులు, అందుకు విరుద్ధంగా ఈరోజు ఆటో కార్మికుల జీవనోపాధిని దెబ్బతీస్తూ రవాణా రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని వారు దుయ్యబట్టారు.ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాడుతుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి ఆటో కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు మాటూరు లక్ష్మీనారాయణ , ఆటో యూనియన్ రఘునాథ్ పాలెం మండల అధ్యక్షులు మొహమ్మద్ ఠాగూర్, చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు మెంతుల శ్రీశైలం, మాజీ కార్పొరేటర్ పాలడుగు పాపారావు, బోజెడ్ల రామ్మోహన్,మాజీ నగర ప్రచార కార్యదర్శి షకీన, మాజీ నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ సురేష్, జిల్లా శ్రీను, ఉల్లోజు శ్రీనివాసు, షేక్ ఉస్మాన్, ఆరెంపుల వీరభద్రం, కందాల వీరేందర్, షేక్ సద్దాం,దండగల రాంబాబు, మాధవి, ఎస్ కే పాషా,నవీన్, బి సైదా, బి రాజా, కస్తాల ఉపేందర్,పోతనబోయిన నవీన్,వీరన్న,సురేష్,పీ ఉపేందర్,ప్రసాద్,గుగులోత్ నవీన్, కోటి, రవి, జానీ,వెంకటి,రవి,రమేష్,వీరభద్రం,నాగరాజు, కే ప్రవీణ్,శివాయి గూడెం బి సైదా , బి రాజా, జి నవీన్ తదితరులు ఆటో యూనియన్ నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు డా.సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తిని కలిగి ఉండాలి

**ఖమ్మం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :**
ప్రైవేట్ ఉపాధ్యాయుల సన్మాన సభ టిపిటిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ గుమ్మ ముత్తారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు మాట్లాడారు. ఖమ్మం నగరంలోని నాగార్జున ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ప్రైవేట్ ఉపాధ్యాయులకు అధ్యాపకులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు పాల్గొని ప్రసంగించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మరియు సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలో మొదటి స్థానంలో ఉపాధ్యాయులు ఉంటారని వారు మాత్రమే భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ప్రధాన పాత్ర పోషిస్తారని అటువంటి వృత్తిని చేపట్టిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టి పి టి ఎల్ ఎఫ్ జిల్లా బాధ్యులను అభినందించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలపై ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా ఒక విద్యాధికారిగా మీకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ఇంటర్మీడియట్ నందు వస్తున్న అద్భుతమైన ఫలితాలలో ప్రైవేట్ అధ్యాపకుల పాత్ర కూడా గొప్పదని గుర్తు చేశారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తిని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కలిగి ఉండాలని తెలియచేశారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువా మరియు ప్రశంసా పత్రంతో సన్మానించారు. టి పి టి ఎల్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం



ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన బోర్డును ఏర్పాటు చేసి ప్రైవేటు ఉపాధ్యాయులను ఆదుకోవాలని కోరారు. ఉపాధ్యాయుల సంక్షేమమే టిపిటిఎల్ఎఫ్ అంతిమ లక్ష్యం అని తెలియచేశారు. ఖమ్మం జిల్లాలో ప్రైవేట్ ఉపాధ్యాయులను గౌరవించుకునే విధంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా బాధ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ కుమార్, విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్ , యుటిఎఫ్ నాయకులు రంజాన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రవీణ్, టిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోడిరెక్క ఉమా శంకర్ టిపిటిఎల్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు అనుమోలు రామారావు,జోనబోయిన అంజయ్య, పొదిల చిరంజీవి ,విజయ్ ,ఫారూఖ్ ఉపేందర్ , హుస్సేన్ ,నవీన్, కమలాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్‌కు కొత్త జోష్!

- రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో కీలక చర్చలు
- ముఖ్య అతిథులకు ఘన సన్మానం





**వరంగల్, సెప్టెంబర్ 06, నేటి శుభోదయ :** టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఏఐసీసీ ఎస్సీ సెల్ జాతీయ కమిటీ ఇన్‌చార్జి కొప్పుల రాజు, జాతీయ కో–ఆర్డినేటర్లు సిద్ధార్థ్ హత్తింబర్, మల్లికార్జున్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులను టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్షం అశోక్, రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్లు బందేల రాజభద్రయ్య, డా. మడికొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దళిత రత్న దబ్బేట రమేష్, వరంగల్ జిల్లా చైర్మన్ చిలువేరు శ్రీనివాస్, హన్మకొండ జిల్లా చైర్మన్ ఆరూరి సాంబయ్య తదితరులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అర్షం అశోక్ మాట్లాడుతూ."ఎస్సీ సెల్‌ను మరింత బలోపేతం చేస్తాం. కార్యకర్తలకు అండగా ఉంటాం"అని అన్నారు.సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ సెల్‌ను క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, ఎస్సీ వర్గాల సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేయడం వంటి అంశాలపై చర్చించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలను మరింత క్రియాశీలం చేయడం, ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంపై కూడా నాయకులు దిశానిర్దేశం చేశారు.ఎస్సీ వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించా రు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు గోవిందు శ్వేత, చేపూరి చిరంజీవి, చేపూరి వినోద్, కార్యదర్శి పుల్యాల గాంధీ, కొరివి అరుణ్, చంద్రశేఖర్, పరశురాం, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ‘అంబేడ్కర్ కల్పిత నాయకుడు’ పుస్తకాన్ని నిలిపివేయాలి

**- రచయితపై చర్యలు తీసుకోవాలని శామీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు**

**శామీర్‌పేట్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అవమానించేలా ఉన్న ‘అంబేడ్కర్ కల్పిత నాయకుడు’ పుస్తక ప్రచురణ, విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని, పుస్తక రచయిత హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని అరెస్టు చేయాలని కోరుతూ వివిధ దళిత సంఘాల ప్రతినిధులు శామీర్‌పేట్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు ఆదివారం శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో సీఐకి ఫిర్యాదు అందజేశారు.ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ, టీజీఎస్‌ఆర్‌టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్, రాష్ట్ర దళిత సేన శామీర్‌పేట్ ఆధ్వర్యంలో నాయకులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని కించపరిచేలా పుస్తకంలో విషయాలు ఉన్నాయని ఆరోపించారు. అంబేడ్కర్ గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగించే విధంగా పుస్తకాన్ని ప్రచురించడం సరికాదని పేర్కొన్నారు.పుస్తకంలోని అంశాలను పరిశీలించి, అభ్యంతరకరమైన విషయాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని పోలీసులను కోరారు. పుస్తక ప్రచురణను నిలిపివేయడంతో పాటు రచయిత హమారా



ప్రసాద్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పట్ల అవమానకర వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని నాయకులు స్పష్టం చేశారు.ఫిర్యాదు కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ అధ్యక్షుడు ఎం. వెంకటస్వామి, కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, మధు, ఏ.డి. మధు, టీజీఎస్‌ఆర్‌టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే. కృష్ణ, సీపీఐ రాష్ట్ర నాయకుడు సాయిలు గౌడ్, దళితసేన నాయకులు మురళి, నీరుడు బాలేష్, బుర్క నర్సింగరావు, కైరా బాలు, బుర్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్‌రెడ్డి**

**శామీర్ పేట, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్‌రెడ్డి సూచించారు. ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, శామీర్‌పేట్ డివిజన్ దేవరయాంజాల్‌లో కొంపల్లిలోని ఫోకస్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.డాక్టర్ ఉమాశంకర్ నేతృత్వంలోని వైద్య బృందం శిబిరంలో పాల్గొన్న వారికి సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించింది. కంటి చూపు సమస్యలు, క్యాటరాక్ట్, డయాబెటిక్ రెటినోపతి తదితర కంటి సమస్యలను గుర్తించి, వాటికి సంబంధించిన వైద్య సలహాలు అందించారు. అవసరమైన వారికి తదుపరి చికిత్స, శస్త్రచికిత్సలకు సంబంధించిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా భీమిడి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. మధుమేహం వంటి సమస్యలు ఉన్నవారు కంటి పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రారంభ దశలోనే కంటి సమస్యలను గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.



మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ ఉమాశంకర్‌తో పాటు ఫోకస్ ఐ హాస్పిటల్ యాజమాన్యం, వైద్య సిబ్బందికి జైపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో శ్రీ సీతారామస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పేండం లక్షి నారాయణ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పిన్నింటి ధర్మారెడ్డి, నాయకులు మిరియాలకార్ సాయికుమార్, గంధం పాండు గౌడ్, ఫోకస్ ఐ హాస్పిటల్ సిబ్బంది శ్రీరామ్, నందుకిషోర్, మణితేజ, కల్పన్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# మూడు వార్డుల్లో యూజీడీ పనులకు శంకుస్థాపన

**శామీర్ పేట, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు 9, 10, 12వ వార్డుల్లో భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టే పనులకు సోమవారం ఉదయం 10 గంటలకు శంకుస్థాపన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.9వ వార్డులో సెంట్రల్ బ్యాంక్ వెనుక సుధాకర్ పంతులు లైన్, 10వ వార్డులో మజీద్‌పూర్ బాలాజీ హోమ్స్, 12వ వార్డులో యాడారం ప్రాంతాల్లో పనులు ప్రారంభం కానున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, సంబంధిత వార్డు కౌన్సిలర్లు పాల్గొననున్నారు. భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణంతో ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు తగ్గి ప్రజలకు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని కమిషనర్ తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

**- కౌన్సిలర్ కటికెల శ్రీవాణి వైద్యనాథ్ ముదిరాజ్**



**శామీర్ పేట, సెప్టెంబర్ 06, నేటి శుభోదయ :** ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా అందుబాటులో ఉన్న స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత ఆర్థికంగా ఎదగాలని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్ 3వ వార్డు కౌన్సిలర్ కటికెల శ్రీవాణి వైద్యనాథ్ ముదిరాజ్ అన్నారు. యువతలోని నైపుణ్యాలను గుర్తించి వాటిని ఉపాధి మార్గాలుగా మలచుకోవాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు.ఆదివారం లక్ష్మాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సాన్వి బోటిక్–బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీవాణి వైద్యనాథ్ ముదిరాజ్ బ్యూటిక్–బ్యూటీ పార్లర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా యువత తమకు ఉన్న ఆసక్తి, నైపుణ్యాలకు అనుగుణంగా స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకుని ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.స్వయం ఉపాధి ద్వారా తాము ఎదగడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి యువత చేరుకోవాలని అన్నారు. మహిళలు సైతం తమలోని ప్రతిభను గుర్తించి వివిధ రంగాల్లో స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సాన్వి బోటిక్–బ్యూటీ పార్లర్ స్థానికులకు మెరుగైన సేవలు అందిస్తూ అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు.కార్యక్రమంలో బ్యూటిక్–బ్యూటీ పార్లర్ నిర్వాహకులు, స్థానికులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు. నూతన వ్యాపార సంస్థ ప్రారంభంతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు

# ప్రజలకు దూరమైన కేసీఆర్.. ప్రతిపక్ష నేత పదవికి రాజీనామా చేయాలి : వజ్రెష్ యాదవ్



**శామీర్ పేట, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** తెలంగాణలో ప్రజా సమస్యలపై ప్రతిపక్ష నేతగా బాధ్యత వహించాల్సిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెయ్యి రోజులుగా ప్రజలకు దూరంగా ఉంటున్నారని మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ విమర్శించారు. ప్రజా సమస్యలపై స్పందించని కేసీఆర్ వెంటనే ప్రతిపక్ష నేత పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ వైఖరిని నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన భారీ ధర్నాలో వజ్రెష్ యాదవ్ పాల్గొని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష నేత బాధ్యతను కేసీఆర్ విస్మరిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలపై పోరాడాల్సిన సమయంలో వెయ్యి రోజులుగా ప్రజలకు దూరంగా ఉండటం సరికాదన్నారు.కేసీఆర్ తీరుకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**- అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి**



**శామీర్ పేట, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటిని అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లాల్గాడి మాలక్‌పేట్, తుర్కపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తిచేసుకున్న కైరా పార్వతమ్మ–శంకరయ్య, చిర్ల లక్ష్మి –మల్లేష్ కుటుంబాల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్, వైస్ చైర్‌పర్సన్ కే. మాలతి మాధవ రెడ్డి, కౌన్సిలర్లు కైరా గణేష్, గుర్కలా దీప సాయి కృష్ణ యాదవ్, సామల జశ్వంత్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, నాయకులు బండారి బాబు, నేమూరి రాంప్రసాద్ గౌడ్, ముద్దం రాఘవ రెడ్డి, ఊరడి వెంకటేష్, పప్పుల వేణుగోపాల్ రెడ్డి, చిలుగురి మల్లేష్, చాట్లపల్లి నర్సింగ రావు, కొమ్ము వినోద్, ఎల్లబోయిన సాయిబాబా, వల్లపు కుమార్ యాదవ్, గుర్కలా శ్రవణ్ యాదవ్, నల్ల పండు, తలారి సాయిబాబు, పిట్ల నర్సింలు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

**- మేకల సునీతారాము యాదవ్**



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని గౌతమ్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీతారాము యాదవ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు.సాయినగర్‌లోని తన కార్యాలయం నుంచి మేకల సునీతారాము యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి నిరసన కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ నినాదాలు చేశారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని సునీతారాము యాదవ్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని, ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

# ప్రజల సౌకర్యానికి మరో ముందడుగు..

## కేశంపేటలో నూతన మరుగుదొడ్లు ప్రారంభం




**కేశంపేట, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** మండల కేంద్రంలో ప్రజలు, సందర్శకుల సౌకర్యార్థం నిర్మించిన నూతన మరుగుదొడ్లను ఆదివారం గ్రామ సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్ ప్రారంభించారు. గ్రామంలో పారిశుధ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా ఈ మరుగుదొడ్లను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం ప్రతిరోజూ వచ్చే ప్రజలు, సందర్శకులకు ఈ సదుపాయం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,, ప్రజలు నూతన మరుగుదొడ్లను పరిశుభ్రంగా వినియోగించుకోవాలని, వాటి పరిసరాల్లో చెత్తాచెదారం వేయకుండా పారిశుధ్యాన్ని కాపాడాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు గ్రామ పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు గ్రామ పంచాయతీ తరఫున మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాట్రావత్ రాజు, వార్డు సభ్యులు మంచె కృష్ణయ్య, గంజాయి దశరథం, తలసాని లత, ప్రవీణ్ రెడ్డి, పోలెమోని సతీష్, కమ్లికార్ అనిత, నాగేశ్వర్, తిమ్మగళ్ళ చంద్రకళ, రామచంద్రి, మాజీ సర్పంచ్ బైరమోని బాల్ రాజ్‌తో పాటు గ్రామ యువకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు. నూతన మరుగుదొడ్లు అందుబాటులోకి రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ద్విచక్ర వాహనాల ఫైనాన్స్‌లో బాదుడే బాదుడు

- అదనపు భారమెంత?
- నిబంధనలు ఏం మాత్రం పాటించని వైనం
- తెల్లకాగితాలపైనే ఒప్పందాలు?
- ఫైనాన్స్ సంస్థలపై నిఘా ఎక్కడ?
- నంబర్ ప్లేట్ లేని వాహనాల సంగతేంటి?




**ఖమ్మం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహనాల ఫైనాన్స్ పేరుతో కొనసాగుతున్న కొన్ని ప్రైవేట్ ఫైనాన్స్ కార్యకలాపాలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.వాహనం కొనుగోలు చేసేందుకు రుణం తీసుకునే సామాన్యుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలు, వివిధ రకాల చార్జీల పేరుతో అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని ఫైనాన్స్ సంస్థలు వినియోగదారులకు అందజేసే నెలవారీ చెల్లింపు కార్డులు, రశీదులు, ఒప్పంద పత్రాలపై సంస్థ పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నంబర్ వంటి వివరాలు స్పష్టంగా లేకపోవడం కూడా అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**• అదనపు భారమెంత?**

ద్విచక్ర వాహనాల కొనుగోలుకు రూ.80 వేల వరకు రుణం తీసుకునే సమయంలో డాక్యుమెంట్ చార్జీలు, రిజిస్ట్రేషన్ ఫీజు, డాక్యుమెంట్ రైటింగ్ చార్జీలు తదితర పేర్లతో అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఉదాహరణకు రూ.70 వేల రుణానికి రూ.8 వేల వరకు డాక్యుమెంట్ చార్జీలు, రూ.3,500 రిజిస్ట్రేషన్ ఫీజు, రూ.1,000 డాక్యుమెంట్ రైటింగ్ చార్జీ వసూలు చేస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. దీంతో అసలు రుణ మొత్తానికి అదనంగా గణనీయమైన భారం పడుతోందని చెబుతున్నారు.
అంతేకాకుండా కొందరు ఫైనాన్స్ నిర్వాహకులు స్వల్పకాలికంగా అందించే 'హ్యాండ్ లోన్'పైనా అధిక వడ్డీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రూ.10 వేల హ్యాండ్ లోన్‌కు ఐదు రోజుల్లో రూ.1,000 వడ్డీగా వసూలు చేస్తున్నారని, గడువు దాటితే వడ్డీపై మళ్లీ వడ్డీ విధిస్తున్నారని కొందరు వినియోగదారులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో గడువు దాటిన ప్రతి రోజుకూ రూ.500 వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**• నిబంధనలు ఏం చెబుతున్నాయి?**

ఆర్బీఐ నియంత్రణలో పనిచేసే బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు రుణ నిబంధనలను పారదర్శకంగా వెల్లడించాల్సి ఉంటుంది. వడ్డీ రేటు, రుణానికి సంబంధించిన చార్జీలు, ఇతర ముఖ్యమైన షరతులను రుణగ్రహీతకు స్పష్టంగా తెలియజేయాల్సి ఉంటుంది. పెనాల్టీ పేరుతో వసూలు చేసే మొత్తాల వివరాలను కూడా ముందుగానే స్పష్టంగా తెలియజేయాలి. నియంత్రిత సంస్థలు పెనాల్టీని అదనపు ఆదాయ మార్గంగా ఉపయోగించకూడదనే నిబంధనలు ఉన్నాయి. పెనాల్టీ చార్జీలపై మళ్లీ వడ్డీ లెక్కించే విధానంపైనా ఆర్బీఐ మార్గదర్శకాలు పరిమితులు విధిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ ఏ చట్టం కింద పనిచేస్తోంది? ఆర్బీఐలో నమోదైన ఎన్‌బీఎఫ్‌సీనా? లేక ఇతర చట్టబద్ధ వ్యవస్థ కింద కార్యకలాపాలు నిర్వహిస్తోందా? అనే అంశాలను సంబంధిత అధికారులు ముందుగా నిర్ధారించాల్సిన అవసరం ఉంది.

**• తెల్లకాగితాలపైనే ఒప్పందాలు?**

రుణం తీసుకునే సమయంలో పూర్తి నిబంధనలు, వడ్డీ రేటు, మొత్తం తిరిగి చెల్లించాల్సిన మొత్తం, ప్రతి చార్జీ వివరాలు స్పష్టంగా ఇవ్వకుండా కేవలం తెల్లకాగితాలు లేదా పేరులేని చెల్లింపు కార్డులను వినియోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రుణగ్రహీతకు పూర్తి ఒప్పంద పత్రం ఇవ్వడం, రుణానికి సంబంధించిన అన్ని చార్జీలను స్పష్టంగా తెలియజేయడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**• ఫైనాన్స్ సంస్థలపై నిఘా ఎక్కడ?**

ఖమ్మం నగరంలో ప్రైవేట్ ద్విచక్ర వాహన ఫైనాన్స్ సంస్థల కార్యకలాపాలపై సమగ్ర తనిఖీలు జరుగుతున్నాయా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఫైనాన్స్ సంస్థలు చట్టబద్ధంగా రుణాలు ఇస్తున్నాయా? వినియోగదారులకు పూర్తి ఒప్పంద ప్రతులు అందిస్తున్నారా? వడ్డీ రేటు, ఇతర చార్జీలను ముందుగానే తెలియజేస్తున్నారా? రుణం మంజూరు చేస్తున్న అసలు సంస్థ ఏది? వాహనం స్వాధీనం చేసుకునే సమయంలో నిబంధనలు పాటిస్తున్నారా? స్వాధీనం చేసుకున్న వాహనాలను విక్రయించే విధానంలో చట్టపరమైన నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశాలపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**• నంబర్ ప్లేట్ లేని వాహనాల సంగతేంటి?**

కొన్ని ద్విచక్ర వాహనాల ఫైనాన్స్ కార్యాలయాలు లేదా వాటికి అనుబంధంగా ఉన్న ప్రదేశాల్లో నంబర్ ప్లేట్లు లేని వాహనాలు కనిపిస్తున్నాయనే సమాచారం ఉంది. అవి కొత్తగా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఉన్న వాహనాలా? ఫైనాన్స్ సంస్థలు స్వాధీనం చేసుకున్న వాహనాలా? ప్రమాదాలకు గురై మరమ్మతులకు వచ్చిన వాహనాలా? లేక మరే ఇతర కారణంతో అక్కడ ఉంచారా? అనే అంశాలు తేలాల్సి ఉంది. మోటార్ వాహనాల చట్టం ప్రకారం వాహనంపై రిజిస్ట్రేషన్ మార్క్‌ను ప్రదర్శించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో నంబర్ ప్లేట్ లేని వాహనాల విషయంలో వాహనం ఎవరి పేరుపై ఉంది? ఆర్సీ వివరాలు ఏమిటి? ఇంజిన్, చాసిస్ నంబర్లు రికార్డులతో సరిపోతున్నాయా? అనే అంశాలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**• చోరీ వాహనాల కోణంలోనూ దర్యాప్తు అవసరం**

ఇటీవల ఖమ్మం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాన్ని తీసుకెళ్లి దానిలో మార్పులు చేసిన ఘటనపై కేసు నమోదైన నేపథ్యంలో జిల్లాలోని ఫైనాన్స్ సంస్థలు, వాహన రికవరీ కేంద్రాలు, వాటికి అనుబంధంగా ఉన్న గ్యారేజీల్లోని వాహనాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. చోరీకి గురైన ద్విచక్ర వాహనాలను తప్పుడు పత్రాలతో విక్రయించడం, వాహనాల ఇంజిన్ లేదా చాసిస్ నంబర్లలో మార్పులు చేయడం, ప్రమాదానికి గురైన వాహనాల పేరుతో విడిభాగాలను మార్చడం వంటి అవకాశాలను పోలీసులు పూర్తిగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రమాదాలకు గురైన వాహనాల్లో ఇంజిన్, చాసిస్, బాడీతో పాటు ఇతర విడిభాగాలను మార్చే సందర్భాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఫైనాన్స్ సంస్థలు లేదా వాటికి అనుబంధంగా ఉన్న ప్రదేశాల్లో కనిపించే నంబర్ ప్లేట్ లేని వాహనాలు, విడిభాగాల మూలాలను కూడా పోలీసులు పరిశీలించాల్సిన అవసరం ఉంది. చోరీ వాహనాల విడిభాగాలు అక్రమంగా ఉపయోగిస్తున్నారా? ప్రమాద వాహనాల పేరుతో ఇతర వాహనాల భాగాలను మార్చుతున్నారా? అనే కోణాల్లో ఇంజిన్, చాసిస్ నంబర్లను ధృవీకరించడంతో పాటు సంబంధిత రికార్డులను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# ఎలినో ప్రభావంపై ముందస్తు చర్యలు.. నిరుపయోగ బోర్లకు పునర్జీవం

**కేశంపేట, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ఎలినో ప్రభావం కారణంగా రాబోయే రోజుల్లో నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్న నేపథ్యంలో మంగళగూడ గ్రామపంచాయతీ ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. గ్రామంలో వాడకంలో లేకుండా ఉన్న బోర్లను తిరిగి వినియోగంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ నిధులతో బోర్లకు ఫ్రెషింగ్ పనులు చేపట్టారు.గ్రామ సర్పంచ్ కొట్టం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నీటి కొరత ఏర్పడే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, అందుబాటులో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పటికీ గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన నీటి వనరులను సిద్ధంగా ఉంచడమే లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగిస్తూ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. నిరుపయోగంగా ఉన్న బోర్లను గుర్తించి వాటిని తిరిగి వినియోగంలోకి తీసుకురావడం వల్ల గ్రామంలో నీటి అవసరాలను కొంత మేర తీర్చేందుకు అవకాశం ఉంటుందని గ్రామస్థులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు



సభ్యులు బట్టు సుధాకర్, బర్కం సుధాకర్, బట్టు గిరి, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు కురవపల్లి శ్రీను, సిద్దేశి కృష్ణ, నిర్దవెల్లి ప్రకాష్ చారి, యువజన నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ముందస్తు చర్యలపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# నిత్యావసర ధరల్ని పెంచి ప్రజల్ని వంచించిన మోడీ

- **పెంచిన నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలి**
- **పివోడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు వి సత్తేవ్వా, సహాయ కార్యదర్శి పి రమ ల డిమాండ్**




**నిజామాబాద్ రూరల్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** నిత్యావసర ధరల్ని పెంచి మోడీ ప్రజల్ని వంచించారని, పెంచిన నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలని aప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ) జిల్లా ఉపాధ్యక్షురాలు వి సత్తేవ్వ, సహాయ కార్యదర్శి పి రమ లు డిమాండ్ చేశారుపెరిగిన నిత్యావసర సరుకుల ధరలను నిరసిస్తూ ధర్పల్లి మండల కేంద్రం లో ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ) ఉపాధ్యక్షురాలు వి సత్తేవ్వ, సహాయ కార్యదర్శి పి రమ లు మాట్లాడుతు:నిత్యావసర సరుకుల ధరలు అధికంగా పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజల పై కేంద్ర ప్రభుత్వం మోయలేని భారాలను మోపుతుందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా పెంచడం వల్లా ఎరువులు, నిత్యావసర సరుకుల ధరలు అధికంగా పెరిగిపోతున్నాయి. దీని వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలపై మరియు సన్న చిన్నకారు రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బ తీసేవిధంగా ధరల పెరుగుదల కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మరోవైపు ప్రజల పై భారాలు మోపడం అవకాశవాద రాజకీయాలకు ధ్వంద ప్రమాణాలకు నిదర్శనమని అన్నారు. కార్పొరేట్ అనుకూలంగా విధానాలను రూపొందిస్తూ సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు అందుకు వ్యతిరేకంగా పనిచేస్తూ ఉన్నయి. ధరలు పెరగటంతో నెలవారి ఖర్చులు గణనీయంగా పెరిగాయని, ధరల నియంత్రణకు కేంద్రప్రభుతం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ) ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి ఆర్ పుష్పలత, సిరికొండ, ధర్పల్లి మండల కమిటీ అధ్యక్షులు బి లావణ్య, ప్రధానకార్యదర్శి ఇ జమున, డివిజన్ నాయకులు జీ పద్మ, మండల నాయకులు జి ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



**నేరెడ్ మెట్,సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** శ్రీ ఆత్మలింగ మహాగణపతి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితుడిగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేశం యాదగిరిగౌడ్, గుజ్జుక వెంకటేష్, బోడికే మనోహర్, ఎస్.వీ. కృష్ణారెడ్డి, గోపాల్, శ్రీనివాస్, ఎన్.వీ. రమణ, స్థానిక నాయకులు వెంకటేష్‌గౌడ్, బి.కే. శ్రీనివాస్, జీడి సంపత్‌గౌడ్, గుండా నిరంజన్, జి.ఎన్.వి. సతీష్‌కుమార్, కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి, వినోద్ యాదవ్ సంతోష్‌రామ్‌దాస్, పార్థసారథి తదితరులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఓబీసీ ఉద్యోగుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎస్. రవికుమార్ ముదిరాజ్ ఏకగ్రీవ ఎన్నిక

**- కుల గణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలి.. క్రీమీలేయర్ విధానాన్ని రద్దు చేయాలి: ఎస్. రవికుమార్ ముదిరాజ్**



**కూకట్పల్లి, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర ఓబీసీ ఉద్యోగుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎస్. రవికుమార్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీ ఉద్యోగులు, ప్రజల సంక్షేమం, హక్కులు మరియు సమస్యల పరిష్కారం కోసం ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.దేశవ్యాప్తంగా చేపట్టనున్న కుల గణనలో ఓబీసీల కోసం ప్రత్యేక కాలమ్‌ను తప్పనిసరిగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఓబీసీల జనాభాకు సంబంధించిన కచ్చితమైన గణాంకాలు అందుబాటులోకి వస్తే, వారి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అలాగే ఓబీసీలకు అమలవుతున్న క్రీమీలేయర్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (NCBC) విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని రవికుమార్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా కమిషన్‌లో పూర్తి స్థాయి సభ్యుల నియామకం జరగకపోవడం వల్ల ఓబీసీ ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వెంటనే ఎనస◌ీబీసీకి పూర్తి స్థాయి బాడీని నియమించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు (PSUs) మరియు ఇతర కేంద్ర సంస్థలను ఎనస◌ీబీసీ బృందం క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆయన కోరారు. ఆయా సంస్థల్లో ఓబీసీ ఉద్యోగులకు అందుతున్న అవకాశాలు, రిజర్వేషన్ల అమలు, ఎదురవుతున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.

- **క్షేత్రస్థాయిలో సమస్యల సేకరణ**

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కేంద్ర ప్రభుత్వ సంస్థలను స్వయంగా సందర్శించి ఓబీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్ర స్థాయిలో సేకరిస్తానని ఎస్. రవికుమార్ ముదిరాజ్ తెలిపారు. సేకరించిన సమస్యలను సమగ్ర నివేదికగా రూపొందించి, త్వరలోనే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీని కలిసి ఓబీసీ ఉద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఓబీసీల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాష్ట్ర ఓబీసీ ఉద్యోగుల ఫెడరేషన్‌ను మరింత బలోపేతం చేసి, రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యాచరణ చేపడతామని రవికుమార్ ముదిరాజ్ పేర్కొన్నారు.

# పరోపాకారం -మహాద్యేయం, విశ్రాంత ఉద్యోగి బాల బస్వి రెడ్డి



**ఖమ్మం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** భగవంతుడు –భక్తుడు అరణ్యము లో ఉన్నపుడు ఆకలి తో అలమటిస్తాడు. ఈ పరిస్థితిల్లో దేవు డు భక్తుని యెక్క ప్రేమను చూసి కనకరించి ఏమి దొరకని ఆ ఎడారి ప్రాంతంలో కాకులు (పక్షులు) ద్వారా ఎక్కడ మిద్దె పైన అరపోసిన అప్పాలు ద్వారా కాకులు మోసుకొని పోయి ఆ భక్తుని వద్ద వదులు తుంటాయి. అలానే ఉన్నవారు –లేని వారికీ మానవ సేవే భగవంతునీ సేవ అని మనిషి రూపంలో ఒకరికి ఒకరు సహకారం చేసుకోవాలి అని భగవంతుడు సెలవిస్తున్నాడు.సరిగ్గా అదే విధంగా స్థానిక మధిర అజాద్ రోడ్డు లో ప్రముఖ సంఘ సేవకుడు లంకా కొండయ్య ఏర్పాటు చేసిన హెల్పింగ్ హోమ్, మహాత్మ గాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం ద్వారా దుస్తులు, సామానులు, బియ్యం వివిధ దయార్థ హృదయుల ద్వారా వితరణ చేసినవి నిరుపేదలకు ప్రతి ఆదివారం పంచి పెట్టటం అనవాయితీగా చేసికొని ఈ మానవ సేవా చేయటం అభినందనియం. ఆదివారం దాతలు బాల బస్వి రెడ్డి, జగదాంబ సిల్క్ తల్లపురెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఇంకా అనేక మంది అజ్ఞాత దాతలు (పేరు వద్దు అన్నారు)సహృదయంతో ఈ మానవ సేవలో పాల్గొని మానవత్వం చాటుకుంటున్నారని నిర్వహకులు కొండయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి రాని కేసీఆర్.. తక్షణమే రాజీనామా చేయాలి

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**




**మణుగూరు, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, ప్రజలు అప్పగించిన బాధ్యతను నిర్వర్తించలేని పరిస్థితిలో ప్రతిపక్ష నేత పదవిలో కొనసాగడం సమంజసం కాదని అన్నారు.కేసీఆర్ వైఖరిని నిరసిస్తూ ఆదివారం మణుగూరులో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

క్యాంప్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి కేసీఆర్ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన పదవి ఫామ్‌హౌస్‌లో కూర్చోవడానికి కాదని అన్నారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి హాజరై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సభలో ప్రస్తావించి, ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత కేసీఆర్‌పై ఉందన్నారు.అసెంబ్లీకి రాకుండా ప్రజల గొంతుక ఎలా అవుతారు?”అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై సభలో నిలబడి మాట్లాడకుండా బయట నుంచి రాజకీయ విమర్శలు చేయడం ఏ రకమైన ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో ప్రజల సమస్యలు గుర్తొచ్చాయని, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు దూరంగా ఉండటం విడ్డూరంగా ఉందన్నారు.ప్రతిపక్ష నేత పదవి అలంకారప్రాయం కాదని, ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, వారి సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లేందుకు రాజ్యాంగబద్ధంగా లభించిన బాధ్యత అని పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఫామ్‌హౌస్ రాజకీయాలతో ప్రజల సమస్యలు పరిష్కారం కావని, ప్రజల మధ్యకు వచ్చి వారి కష్టాలను తెలుసుకుని వాటిని అసెంబ్లీలో ప్రస్తావించాలని సూచించారు.ప్రజలు మీకు ఓటు వేసింది ఫామ్‌హౌస్‌లో ఉండటానికి కాదు.. అసెంబ్లీకి వచ్చి ప్రజల గొంతుకగా నిలబడటాని అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ప్రతిపక్ష నేతగా తన బాధ్యతను నిర్వర్తించకుండా ప్రజల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు గురించి ఇతరులకు చెప్పాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు.టీఆర్ఎస్ నాయకులు తమకు ప్రతిపక్ష పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అంటే అసెంబ్లీలో ఉండి ప్రజల సమస్యలపై ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం అని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును కేసీఆర్ గౌరవించి ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజల మధ్యకు వచ్చి పనిచేయాలని డిమాండ్ చేశారు. భారీగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు:ఈ ర్యాలీ, రాస్తారోకో కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో పాటు స్థానిక సర్పంచులు, ఉపసర్పంచులు, మండల అధ్యక్షులు, మండల కార్యదర్శులు, టౌన్, యూత్ అధ్యక్షులు, మహిళా నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్‌లో రాస్తారోకో సందర్భంగా కేసీఆర్ అసెంబ్లీకి హాజరై ప్రతిపక్ష నేతగా తన బాధ్యతలను నిర్వర్తించాలని నినాదాలు చేశారు.

# పరకాల సీఐ ప్రవీణ్ కుమార్ కి ఘన సన్మానం

**కొత్త సీఐని కలిసిన వైస్ చైర్‌పర్సన్ ఏకు దివ్య విద్యాసాగర్**




**వరంగల్,సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** పరకాల సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీ ప్రవీణ్ కుమార్‌ను మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఏకు దివ్య విద్యాసాగర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.పరకాల పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పరకాల పోలీస్ స్టేషన్ మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజల నమ్మకాన్ని చూరగొనాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖతో ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పట్టణంలో శాంతియుత వాతావరణం, ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొచ్చు కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏకు రవి కుమార్, మనోజ్ కుమార్, బిక్షపతి, అనీష్ బాబు తదితరులు ఉన్నారు.

# సైన్స్ వేదికపై త్రివేణి 'స్పార్క్'

**- విద్యుత్ వాహనాల నాటికతో జిల్లా స్థాయిలో మెరుపు**



**ఖమ్మం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ఖమ్మం సైన్స్ మ్యూజియంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో త్రివేణి టాలెంట్ స్కూల్, ఖమ్మం శాఖ విద్యార్థులు తృతీయ బహుమతి సాధించారు. జిల్లాలోని 8 మండలాల నుంచి 38 పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీల్లో 'సైన్స్–సమాజం' ఇతివృత్తంగా పోటీలు నిర్వహించారు.త్రివేణి విద్యార్థులు 'విద్యుత్ వాహనాలు–భవిష్యత్తు వైపు ముందడుగు' అంశంపై 'విద్యుత్ వాహనాలు' నాటికను ప్రదర్శించి, కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర రవాణా ఆవశ్యకతను సందేశాత్మకంగా చాటారు.ఈ సందర్భంగా డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ విద్యార్థులను అభినందించారు. పాఠశాల సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఐక్యతతో మన్నెకుల సంఘాన్ని బలోపేతం చేయాలి

**- సభ్యుల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలి**



**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** మన్నెకుల సంఘం అభివృద్ధికి సభ్యులంతా ఐక్యంగా ముందుకు సాగాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా నేరేడ్‌మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం మన్నెకుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం అభివృద్ధి, సభ్యుల ఐక్యత, సామాజిక సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. సభ్యుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. పరస్పరం సహకరించుకుంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని నాయకులు సూచించారు.సమాజ అభ్యున్నతికి సంఘం సభ్యులంతా సమష్టిగా పనిచేయాలని, ఐక్యతతో ముందుకు సాగితే సమస్యలను సమర్థంగా పరిష్కరించుకోవచ్చని సమావేశంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో మన్నెకుల సంఘం నాయకులు, ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం రైతుల చిరకాల ఆకాంక్ష సాకారం

**- తుమ్మల చెరువు రైతుల సాగునీటి కల నెరవేరే దిశగా కీలక అడుగు**



**అశ్వాపురం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** తుమ్మల చెరువు రైతుల చిరకాల సాగునీటి కల సాకారం దిశగా మరో కీలక ముందడుగు పడింది. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవ, కృషితో చేపట్టిన మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్ ట్రయల్ రన్ విజయవంతమైంది. దీంతో తుమ్మల చెరువు ఆయకట్టు రైతుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.గోదావరి జలాలను తుమ్మల చెరువుకు తరలించి రైతులకు సాగునీరు అందించాలన్నది ఈ ప్రాంత రైతుల ఏళ్ల తరబడి ఉన్న చిరకాల కోరిక. ఈ కోరికను నెరవేర్చేందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిరంతరం కృషి చేస్తూ, అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు తీసుకెళ్లారు.ఈ క్రమంలో ఆదివారం మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్‌కు ట్రయల్ రన్ నిర్వహించగా, ట్రయల్ రన్ విజయవంతం కావడంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు ఈ విజయాన్ని పండుగ వాతావరణంలో జరుపుకున్నారు.ట్రయల్ రన్ విజయవంతం కావడంతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బందికి రైతులు స్వీట్లు పంచి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న తమకు ఈ రోజు ఎంతో సంతోషకరమైన రోజని రైతులు పేర్కొన్నారు."గోదావరి జలాలు మా పొలాలకు చేరి పచ్చని పంటలు పండితే అంతకంటే ఆనందం మరొకటి ఉండదు. మా చిరకాల కోరిక నెరవేరే దిశగా ట్రయల్ రన్ సక్సెస్ కావడం రైతులందరికీ పండుగ రోజు" అంటూ రైతులు ఆనందం వ్యక్తం చేశారు.మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు తుమ్మల చెరువుకు చేరడంతో ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి కష్టాలు గణనీయంగా తగ్గనున్నాయి. సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు, పంటలకు భరోసా లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# సర్వే నం.852లో బోడుకు బాంబుల బెదిరింపు!

- **ప్రభుత్వ భూమా..? ప్రైవేట్ భూమా..? తేలకముందే చదును చేసేందుకు యత్నాలు**
- **కురవి అబాదిలో భూవివాదంపై రెవెన్యూ – పంచాయతీ అధికారుల సమన్వయ విచారణకు ప్రజల డిమాండ్**



**మహబూబాబాద్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** మహబూబాబాద్ జిల్లా కురవి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 852 భూమిపై వివాదం నెలకొంది. గతంలో రెవెన్యూ పరిధిలో ఉన్నట్లు పేర్కొంటున్న ఈ భూమి ప్రస్తుతం అబాది (జనావాస) ప్రాంతంలోకి వచ్చిన నేపథ్యంలో, ఆ భూమి వాస్తవంగా ప్రభుత్వ భూమా? లేక ప్రైవేట్ భూమా? అనే అంశాన్ని అధికారిక రికార్డుల ఆధారంగా తేల్చాల్సిన అవసరం ఏర్పడింది. సదరు సర్వే నంబర్‌లో పెద్ద బోడు ఉండగా, ఇదే అదునుగా భావించిన కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండానే బోడును బాంబులతో పేల్చి చదును చేసేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది.

**రికార్డులు పరిశీలించి హక్కులు తేల్చాలి**

భూ భారతి నిబంధనల్లో అబాది, వ్యవసాయేతర భూములకు ప్రత్యేక రికార్డులు నిర్వహించడంతో పాటు వాటి సర్వే, మ్యాపింగ్‌కు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ భూ రికార్డుల వ్యవస్థలో సర్వే నంబర్, భూమి స్వభావం, యాజమాన్య వివరాలు తదితర అంశాలను పరిశీలించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సర్వే నంబర్ 852కు సంబంధించిన పాత రెవెన్యూ రికార్డులు, కాసరా పహాణి, సెత్వార్, గ్రామ మ్యాప్, ప్రస్తుత భూ రికార్డులు, అబాది రికార్డులు, సరిహద్దులు పరిశీలించి వాస్తవ పరిస్థితిని అధికారులు ప్రజలకు స్పష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**అనుమతులు లేకుండా బోడు పేల్చడం ఎలా?**

జనావాస ప్రాంతానికి సమీపంలో బాంబులతో బోడును పేల్చి చదును చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లయితే, దీనిపై సంబంధిత రెవెన్యూ, పంచాయతీ, పోలీస్, మైనింగ్/ఇతర సంబంధిత అధికారులు నిబంధనల ప్రకారం విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. భూమి ఎవరిదనే అంశం తేలకముందే దానిపై శాశ్వత మార్పులు చేయడం వివాదాన్ని మరింత పెంచే అవకాశం ఉంది.

**అధికారులు తక్షణమే రంగంలోకి రావాలి**

సర్వే నంబర్ 852పై రెవెన్యూ–పంచాయతీ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, భూమి వర్గీకరణ, యాజమాన్య హక్కులు, అబాది పరిధి, సరిహద్దులు, బోడు స్థితిగతులను నిర్ధారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించి, అధికారిక రికార్డుల ఆధారంగా ప్రజలకు పూర్తి వివరాలను వెల్లడించాలని కోరుతున్నారు. "భూమి ప్రభుత్వానిదా..? ప్రైవేటుదా..? ముందుగా తేల్చండి.. ఆ తర్వాతే ఎలాంటి పనులైనా జరగాలి" అంటూ స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# ఆటో డ్రైవర్లకు సంఘీభావంగా ఆటో నడిపిన మాజీ మంత్రి, సత్యవతి రాథోడ్

**మహబూబాబాద్, సెప్టెంబర్ 06, నేటి శుభోదయ :** కురవి మండలం పెద్దతండాలో ఆటో డ్రైవర్లు చేపట్టిన నిరసన కార్యక్రమానికి సత్యవతి రాథోడ్ సంఘీభావం తెలిపారు,ఈ సందర్భంగా గ్రామ దేవత (బొడ్రాయిని) మొక్కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు



- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ కురవి మండలం పెద్దతండాలో ఆటో డ్రైవర్లు చేపట్టిన నిరసన కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు సత్యవతి రాథోడ్ సంఘీభావం తెలిపారు
- ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల సమస్యలను స్వయంగా తెలుసుకున్న సత్యవతి రాథోడ్ , వారికి మద్దతుగా స్వయంగా ఆటో నడిపి నిరసనలో పాల్గొన్నారు
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని ఆమె విమర్శించారు,ఆటో డ్రైవర్ల హామీని అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు ,విచ్చేసిన ఆటో కార్మికులకు కిరాయి అందించి వారికి సానుభూతి తెలిపారు
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 1000 రోజులు గడిచినా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఇక మిగిలింది 800 రోజులు మాత్రమేనని, ఈ సమయంలోనైనా హామీలను ఎప్పుడు నెరవేరుస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు
- హామీలను వెంటనే అమలు చేసి ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని సత్యవతి రాథోడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# సర్వేపల్లి,సావిత్రిబాయి పూలే బాటలో నడవాలి

- **ఉపాధ్యాయులకు ఆర్టీ ఐ కమీషనర్ పిలుపు**
- **ఘనంగా గురు పురస్కారోత్సవం**



**ఖమ్మం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** పూర్వ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ,తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే ఆశయాల బాటలో ఉపాధ్యాయులంతా నడవాలని,మహానుభావుల ఉన్నతాశయాలను ప్రజా బాహుళ్యంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత గురువులపై వుందని రాష్ట్ర సమాచార కమీషనర్ పీవీ శ్రీనివాసరావు అన్నారు.ఆదివారం ఆనందలహరి సాంస్కృతిక సేవాసంస్థ,మొగిలి ఎంటర్టైన్మెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ లో ఉపాధ్యాయులకు పురస్కార ప్రదానోత్సవం జరిగింది. వందే భారత్ చిత్ర దర్శక నిర్మాత మల్లం రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పీవీ ప్రసంగిస్తూ ఆదిమ సమాజం నుంచి ఆధునిక సాంకేతిక కాలం వరకు జరుగుతున్న పరిణామాలను అవగాహన చేసుకుంటూ ఉపాధ్యాయులు తమ పంథాను మార్చుకోవలసిన అవసరం ఏర్పడిందన్నారు.ప్రస్తుత పోకడలను చూస్తుంటే ఆధునికం నుంచి ఆదిమ సమాజం వైపు పయనించడం ఆందోళన కలిగిస్తోందని,ఏది మంచి ఏది చెడు అనే విచక్షణ ప్రజల్లో కొరవడడం బాధాకరమని ఆవేదన చెందారు. ఈ పరిస్థితి నుంచి సమాజాన్ని గట్టెక్కించాలని కోరారు.

**ఆర్టీఐ పై అవగాహన పెరగాలి : మల్లం**

సమాచార హక్కు పై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని మల్లం రమేష్ పేర్కొన్నారు.ఆర్టీ ఐ వలన కలిగే ప్రయోజనాలు పొందని ఎంతోమంది పౌరులు వున్నారని,వారందరికీ ఈ హక్కు గురించి తెలిపేందుకు విస్తృతంగా ప్రచారంలోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో పూర్వ నగర మేయర్ పునుకొల్లు నీరజ,జూబ్లీక్లబ్ కార్యదర్శి మోత్కూరి నాగేశ్వరరావు, గురుదక్షిణ ఫౌండేషన్ చైర్మన్ జి.శంకరయ్య,ప్రముఖ వైద్యులు గోంగూర వెంకటేశ్వర్లు,సయ్యద్ ఇమామ్,పెన్షనర్స్ అసోసియేషన్ బాధ్యులు వేణు,రవికుమార్,నీరుకొండ ఉషారాణి, పీయార్టీయూ అధ్యక్షుడు కట్టా శేఖర్,గంగిశెట్టి వెంకటేశం,కవి సీతారాములు ,స్వరసుధ కొమర్రాజు మాధవరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇరవై మంది ఉపాధ్యాయులకు పురస్కారాలను ప్రదానం చేశారు.కార్యక్రమానికి మొగిలి గుణకర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# సమాజ నిర్మాణంలో గురువులదే కీలకపాత్ర

- ఉత్తమ పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయ లోకం
- తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన పట్ల అప్రమత్తంగా ఉండాలి
- గురువులకు పూర్వా వైభవం తీసుకుని వచ్చే బాధ్యత సమాజంపై ఉంది
- జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్
- వేడుకగా గురుపూజోత్సవ సన్మానోత్సవాలు



**ఖమ్మం, సెప్టెంబర్ 06, నేటి శుభోదయ :** సమాజ నిర్మాణంలో గురువులదే కీలకపాత్రని , ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే బాధ్యత గురువులపైనే ఉందని జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్పి రామోజీ రమేష్ తెలిపారు. స్థానిక జోయాలుకాస్ సంస్థలో ఆదివారం జరిగిన గురుపూజోత్సవ సన్మానోత్సవ కార్యక్రమానికి ఎస్పి రామోజీ రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపాధ్యాయులను, అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. జోయాలుకాస్ మేనేజర్ సంతోష్ అధ్యక్షతన జరిగిన ఈ సన్మానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎస్పి రామోజీ రమేష్ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణ గురువులతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సమాజంలో వివిధ రంగాలలో ఉన్నతంగా ఎదిగిన వ్యక్తులందరూ గురువుల మార్గదర్శకంలోనే ఉన్నత స్థితికి చేరారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలు దుష్ప్రవర్తనకు లోనైనప్పుడు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల గురువుల పట్ల అనుచిత వైఖరి పెరుగుతున్న సందర్భాలు ఉంటున్నాయని తల్లితండ్రులు , సామాజిక సంస్థలు గురువులకు పూర్వ వైభవం తీసుకొని రావడానికి బాధ్యతాయుతంగా సహకరించాలని కోరారు. ముదిగొండ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల ఆచార్యులు అయినాల సైదులు మాట్లాడుతూ ఆధునిక ఏఐ యుగంలోనూ గురువులు చూపిన మార్గమే శిరోధార్యం అని తెలిపారు. మాజీ సైనిక ఉద్యోగి ఎస్ ఎం అరుణ్ మాట్లాడుతూ బుద్ధుడు , వర్ధమానుడు , ఏసుక్రీస్తు, అబ్దుల్ కలాం , పూలే, సావిత్రిబాయి , అంబేద్కర్ తదితరులు గురువులుగా సమాజ చైతన్యానికి దోహదపడ్డారని తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త మంత్రి ప్రగడ శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి అయినా తరగతి గదిలో ఉపాధ్యాయుడు నేర్పిన చదివు ద్వారానే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలిపారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకట రమణ మాట్లాడుతూ సమాజంలో గురువులకు పూర్వ వైభవం యధాతధ స్థితి కొనసాగుతుందని తెలిపారు. న్యూ విజన్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి అబాద్ అలీ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ వారిని సన్మార్గంలో పెట్టడంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రిటైర్డ్ ఆచార్యులు కోయ నాగేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు అత్యంత బాధ్యతతో పిల్లలకు దిశా నిర్దేశం చేసినప్పుడే పిల్లలు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని దీనికి తమ కుమారుడు కోయ శ్రీహర్ష కలెక్టర్ కావడమే ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు. సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ ఓలేటి సాంబమూర్తి మాట్లాడుతూ గురువులపై అన్ని విధాలుగా ప్రస్తుతం మరింత బాధ్యత పెరిగిందని తల్లితండ్రులు గురువులకు తమ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ స్కూల్ హెడ్మాస్టర్ చల్లగాని కృపా బాలానందం, వివిసి స్కూల్ మాధవి, సంభాని నగర్ స్కూల్ సూర్య కుమారి, డాక్టర్ ఆయేషా, గురుకుల లెక్చరర్ విమల, రిటైర్డ్ టీచర్ కొత్తపల్లి గురుప్రసాద్, గీతాంజలి స్కూల్ జానీ, రెజోనెన్స్ స్కూల్ జ్ఞానం సంతోష్, లెక్చరర్లు వడిగా రాజకుమార్, జార్జ్ , రత్న వీశాల్, తదితరులు పాల్గొన్నారు. సభలో 25 మంది గురువులను శాలువాలు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ వేడుకలను జోయాలుకాస్ మేనేజర్ సంతోష్, గురుకుల ఆచార్యులు అయినాల సైదులు , మాజీ సైనిక ఉద్యోగి ఎస్ ఎం అరుణ్ లు పర్యవేక్షించారు.

# క్యాన్సర్ బాధితురాలికి 'జనం కోసం మనం' ఆర్థిక చేయూత

## - 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత




**అశ్వాపురం, సెప్టెంబర్ 5 , నేటి శుభోదయ :** ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న 'జనం కోసం మనం' స్వచ్ఛంద సంస్థ మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటుకుంది. అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అమ్మగారిపల్లి గ్రామానికి చెందిన తోట సమ్మక్క వ్యాధితో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న సంస్థ సభ్యులు ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. స్థానిక పంచాయతీ సెక్రటరీ అజారుద్దీన్ ద్వారా సమ్మక్క అనారోగ్య పరిస్థితి, కుటుంబ ఆర్థిక ఇబ్బందుల గురించి 'జనం కోసం మనం' సంస్థ సభ్యులకు సమాచారం అందింది. విషయం తెలుసుకున్న సంస్థ సభ్యులు వెంటనే స్పందించి, సమ్మక్క వైద్య ఖర్చులకు కొంతమేర తోడ్పాటును అందించాలనే ఉద్దేశంతో రూ.15,000 ఆర్థిక సహాయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధితో బాధపడుతున్న సమయంలో వైద్య చికిత్స కోసం అధిక మొత్తంలో ఖర్చులు అవుతుండటంతో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సహాయం వారికి కొంత ఊరట కలిగించింది. ఆపదలో ఉన్న కుటుంబానికి తమ వంతు సహాయం అందించడం ద్వారా మానవత్వమే ప్రధానమని సంస్థ సభ్యులు చాటిచెప్పారు. ఈ సందర్భంగా 'జనం కోసం మనం' సంస్థ సభ్యులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూతనివ్వడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత మేరకు ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. సమ్మక్కకు మెరుగైన వైద్యం అందించి ఆమె ఆరోగ్యం కుదుటపడాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అవసరమైన వారికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 'జనం కోసం మనం' సంస్థ సభ్యులు బండారి సురేష్, వేముల భాస్కర్, షేక్ అజార్, అలాగే స్థానిక వార్డు మెంబర్ తోలేం ఇంద్ర భవాని పాల్గొని సమ్మక్క కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ 'జనం కోసం మనం' సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు

# యాదగిరిగుట్టలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ



**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 6 , నేటి శుభోదయ :** యాదగిరిగుట్ట పట్టణంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను అలంకరించి గ్రామదేవతలకు సమర్పించారు. ఉదయం నుంచే మహిళలు పసుపు, కుంకుమ, పూలతో బోనాలను అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో పట్టణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.గ్రామదేవతలను కొలుస్తూ మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకుని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తరలివచ్చారు. డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలు, మహిళల భక్తిగీతాలతో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామదేవతలకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు.రాయగిరి ఉమాపతి, రాయగిరి నందకిషోర్, రాయగిరి నాగలక్ష్మి , రాయగిరి అంబిక ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. పండుగ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణం మొత్తం భక్తులతో కళకళలాడింది.

# కాంగ్రెస్ మండల స్థాయి సమావేశానికి భారీగా తరలిరావాలి

## - సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య పిలుపు



**మంథని, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ** అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహించను న్నట్లు ఖానాపూర్ గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య తెలిపారు. పార్టీ నాయకులు శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నా రు. ఈ సమావేశానికి ఖానా పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని, పార్టీ విజయానికి ఐక్యతే ప్రధాన ఆయుధమని అన్నారు.ప్రతి కాంగ్రెస్ కుటుంబ సభ్యుడు సమావేశాన్ని బాధ్యతగా భావించి ఉదయం 11 గంటలకు అంబేద్కర్ చౌరస్తాకు చేరుకోవాలని సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య విజ్ఞప్తి చేశారు. జై కాంగ్రెస్.. జై జై కాంగ్రెస్ అంటూ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# వీరవల్లిలో వైభవంగా బోనాల ఉత్సవాలు

## - భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు బోనాల సమర్పణ.. కోలాహలంగా మారిన వీధులు



**భువనగిరి, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ** భువనగిరి మండలం వీరవల్లి గ్రామంలో ఆదివారం బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామదేవతల ఆశీస్సులు ప్రజలపై ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను నిర్వహించారు.ఉదయం నుంచే గ్రామంలోని మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను సిద్ధం చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన బోనాలను నెత్తిన ఎత్తుకొని మహిళలు పెద్ద సంఖ్యలో రచ్చబండ వద్దకు చేరుకున్నారు. అనంతరం అక్కడి నుంచి గ్రామదేవతల ఆలయాల వైపు బోనాల ఊరేగింపు ఉత్సాహభరితంగా సాగింది. మేళతాళాలు, డప్పు చప్పుళ్ల నడుమ మహిళలు భక్తిగీతాలు, జానపద పాటలు పాడుతూ బోనాలను గ్రామదేవతలకు సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధులు భక్తులతో సందడిగా మారాయి. మహిళలు సంప్రదాయ వస్త్ర ధారణలో పాల్గొనగా, యువత, చిన్నారులు సైతం ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.వీరవల్లి గ్రామంలోని గడ్డమీద అర్జున్ కుటుంబం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి సంతోషోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు. ప్రతి ఏడాది గ్రామంలో సంప్రదాయంగా నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాలను ఈసారి కూడా ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.గ్రామ ప్రజలు ఐకమత్యంతో ఉత్సవాల్లో పాల్గొని బోనాలను సమర్పించడంతో వీరవల్లి గ్రామంలో పండుగ సందడి నెలకొంది. గ్రామదేవతల కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రార్థించారు.

# సుందరపూర్ అభివృద్ధికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి బాటలు.. రూ.5 లక్షలతో మట్టి రోడ్డు



**కేశంపేట, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ** కేశంపేట మండలం సుందరపూర్ గ్రామం నుంచి శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయం వరకు రాకపోకలకు ఇబ్బందులు తొలగించేందుకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చొరవ తీసుకున్నారు. మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు సుమారు రెండున్నర కిలోమీటర్ల రహదారికి తన సొంత నిధులు రూ.5 లక్షలు వెచ్చించి మరమ్మతులు చేయించి మొరం పోయించారు.ఈ నేపథ్యంలో గ్రామ ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆదివారం సుందరపూర్ గ్రామాన్ని, మహాలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్సీని సన్మానించారు.ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ,, తనను నమ్మి తనతో నడుస్తున్న నాయకులు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు పల్లెల అభివృద్ధికి తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని తెలిపారు.ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రాకపోయినా పవిత్ర పుణ్యక్షేత్రానికి వెళ్లే రహదారిని సొంత నిధులతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ వేదికపై మంథని ఖ్యాతి

**లయన్స్ క్లబ్ విజన్ కేర్ అధ్యక్షుడు లయన్ బుద్దార్తి సతీష్ కుమార్ కు ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు**




**మంథని, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** సామాజిక సేవలో తమదైన శైలిలో దూసుకుపోతున్న లయన్స్ క్లబ్ విజన్ కేర్ ప్రతిష్టాత్మక అవార్డును కైవసం చేసుకుంది. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320G ఆధ్వర్యంలో ఆదివారం రోజున రామగుండంలోని ఆర్.ఆర్.గార్డెన్స్‌లో అట్టహాసంగా నిర్వహించిన వార్షిక పురస్కారాల ప్రదానోత్సవంలో లయన్స్ క్లబ్ విజన్ కేర్ అధ్యక్షుడు లయన్ బుద్దార్తి సతీష్ కుమార్ 'ఉత్తమ ప్రెసిడెంట్' అవార్డును అందుకున్నారు.సమాజ శ్రేయస్సే ధ్యేయంగా,పేదలకు విశేష సేవలందిస్తూ క్లబ్ అభివృద్ధికి సతీష్ కుమార్ చేసిన కృషికి గాను ఈ ఘన సత్కారం దక్కింది.ఈ సందర్భంగా వేదికపై లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు ఆయనను శాలువాతో కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పూదరి దత్తాగౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ, "సతీష్ కుమార్ నాయకత్వంలో క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేసింది.ఈ అవార్డు క్లబ్ బాధ్యతను మరింత పెంచింది" అని పేర్కొంటూ సతీష్ కుమార్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు లయన్స్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొని సతీష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజావాణి కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం**



**హన్మకొండ, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ప్రజా సమస్యల పరిష్కారా నికి నిర్వహిస్తున్న ప్రజా వాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫ రెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందన్నారు.ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.



## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి




**హన్మకొండ, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న హమార ప్రసాద్‌పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, ఏబీఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆది వారం వివిధ దళిత ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆత్మకూర్ సీఐ బాబూలాల్‌కు వినతిపత్రం సమర్పించారు.అంబేద్కర్‌ను అవమానించే వ్యాఖ్య లను సహించబోమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే 'కల్పిత నాయకుడు' పుస్తక ప్రచురణను నిలిపివేయాల ని డిమాండ్ చేశారు. స్పందించకపోతే దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యం లో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.అనంతరం నూతన సీఐ బాబూలాల్‌ను ప్రజా సంఘాల నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెండెల బిక్షపతి, మాదాసి సురేష్, బాగాజీ రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశలు నెరవేర్చండి

- **రియల్ ఎస్టేట్ వ్యాపారులవి కాదు**
- **బుగ్గపాడు భూముల కేటాయింపుపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలి**
- **కేరళ ఎక్స్‌ప్రెస్‌కు ఖమ్మంలో స్టాపేజ్ కోసం కేంద్రం దృష్టికి**
- **మధిర ఇంజినీరింగ్ కళాశాలకు కేంద్ర సహకారం కోరాం**
- **బీజేపీ జాతీయ నాయకులు ,తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల కో ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి**




**ఖమ్మం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులని, వాటిని కేటాయించే ప్రతి సందర్భంలో ప్రజా ప్రయోజనం, యువతకు ఉపాధి, రాష్ట్రానికి ఆదాయం స్పష్టంగా కనిపించాలని బీజేపీ జాతీయ నాయకులు , కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సహ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులకు తాము వ్యతిరేకం కాదని, అయితే ప్రభుత్వ భూముల కేటాయింపులో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాలని, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆశలకు అనుగుణంగా వ్యవహరించకూడదని ఆయన అన్నారు.ఖమ్మం జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా పదాధికారులతో కలిసి సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. బుగ్గపాడు మెగా ఫుడ్‌పార్క్‌కు సంబంధించిన భూముల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పూర్తి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీపక్ నెక్స్జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన అధికారిక పత్రాల్లో దాదాపు 72 ఎకరాల భూమి కేటాయింపు ప్రక్రియ కనిపిస్తుండగా, అనంతరం అగ్రిమెంట్ ఫర్ సేల్ పత్రాల్లో సుమారు 71.09 ఎకరాల విస్తీర్ణం నమోదైందని తెలిపారు. ఇదే సంస్థకు సంబంధించిన మరో ప్రాజెక్టు కోసం 11.47 ఎకరాలను 2029 జూన్ వరకు రిజర్వ్ చేయాలని ప్రభుత్వస్థాయి పత్రాల్లో పేర్కొన్నారని వివరించారు. ఒక ప్రైవేట్ సంస్థకు పెద్ద ఎత్తున భూమి కేటాయించి, మరో 11.47 ఎకరాలను సంవత్సరాల పాటు రిజర్వ్ చేసి ఉంచడం చూస్తుంటే పరిశ్రమల అభివృద్ధి పేరుతో ప్రభుత్వం రియల్ ఎస్టేట్ ధోరణిలో వ్యవహరిస్తోందా అన్న అనుమానం ప్రజల్లో కలుగుతోందని సుధాకర్‌రెడ్డి ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం జిల్లాకు పరిశ్రమలు రావాలని, పెట్టుబడులు పెరగాలని, యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాలని, రైతులకు ప్రయోజనం చేకూరాలని తాము కోరుకుంటున్నామని సుధాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. అయితే పరిశ్రమల పేరుతో ప్రభుత్వ భూముల కేటాయింపులు జరిగేటప్పుడు ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలని, ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని అన్నారు. డీపక్ నెక్స్జెన్ ప్రాజెక్టుకు సంబంధించిన పత్రాల్లో పెట్టుబడి, ఉపాధి అంచనాలకు సంబంధించి వేర్వేరు సంఖ్యలు కనిపిస్తున్నాయని సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఒక దశలో డీపీఆర్‌లో రూ.856.98 కోట్ల పెట్టుబడి ప్రతిపాదన ఉండగా, తరువాతి అగ్రిమెంట్‌లో రూ.515 కోట్ల ప్రాజెక్టు ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రక్చర్ కనిపిస్తోందన్నారు. ఉద్యోగాల అంచనాల్లోనూ మార్పులు ఉన్నాయని తెలిపారు. ఈ వ్యత్యాసాలకు సంబంధించిన సవరించిన డీపీఆర్‌లు, అనుమతులు, సాంకేతిక మదింపు వివరాలను ప్రభుత్వం ప్రజల ముందుంచాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడిలో ఇప్పటివరకు వాస్తవంగా ఎంత పెట్టుబడి వచ్చింది, ప్రాజెక్టులో ఎంత నిర్మాణం జరిగింది, ఎంత యంత్ర సామగ్రి వచ్చింది, స్థానిక యువతకు ఎంత ఉపాధి లభించింది, భూముల కేటాయింపులో ఎలాంటి మార్పుల ఉత్తర్వులు జారీ అయ్యాయనే వివరాలను ప్రభుత్వం సమగ్ర నివేదిక రూపంలో వెల్లడించాలని సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. భూముల కేటాయింపు నుంచి ప్రాజెక్టు పురోగతి వరకు అన్ని అంశాలపై ప్రజలకు పూర్తి వివరాలు అందుబాటులో ఉంచాలని కోరారు.

**- ఖమ్మంలో కేరళ ఎక్స్‌ప్రెస్ స్టాపేజ్ కోసం ప్రయత్నాలు**

ఖమ్మం జిల్లా ప్రజల దీర్ఘకాలిక అవసరమైన కేరళ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఖమ్మంలో స్టాపేజ్ కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సుధాకర్‌రెడ్డి తెలిపారు. పలువురు ప్రయాణికులు, ప్రజలు ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో ఉన్న సమయంలో కేరళ ఎక్స్‌ప్రెస్ స్టాపేజ్ అంశాన్ని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.

ఈ అంశంపై కేంద్ర రైల్వే మంత్రి కార్యాలయంలో అవసరమైన ప్రక్రియ ప్రారంభమైనట్లు తనకు సమాచారం ఉందని తెలిపారు. త్వరలోనే కేరళ ఎక్స్‌ప్రెస్‌కు ఖమ్మంలో స్టాపేజ్ లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రజల దీర్ఘకాలిక అవసరాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.

**- మధిర ఇంజినీరింగ్ కళాశాలకు ఆధునిక హంగులు**

మధిరలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు నిర్ణయాన్ని సుధాకర్‌రెడ్డి స్వాగతించారు. ఈ కళాశాలను కేవలం సాధారణ ఇంజినీరింగ్ కళాశాలగా కాకుండా ఆధునిక సాంకేతిక విద్యకు కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, అగ్రికల్చరల్ ఇంజినీరింగ్, రోబోటిక్స్, స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ వంటి ఆధునిక కోర్సులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరినట్లు సుధాకర్‌రెడ్డి వివరించారు.

**- సేవా సంకల్ప అభియాన్‌లో ప్రజల భాగస్వామ్యం అవసరం**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవా ప్రస్థానం, దేశాభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో పార్టీ కార్యకర్తలతో పాటు అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సేవను కేవలం రాజకీయ కార్యక్రమంగా చూడకూడదని అన్నారు. సమాజంలోని చివరి వ్యక్తికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం చేరేలా చేయడం, యువతకు అవకాశాలు కల్పించడం, పేదలు, రైతులు, మహిళలకు అండగా నిలవడమే నిజమైన సేవ అని పేర్కొన్నారు. చివరిగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేర్చాలని మరోసారి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి అని, ప్రతి ఎకరం కేటాయింపులో ప్రజలకు ప్రయోజనం, యువతకు ఉద్యోగం, రాష్ట్రానికి ఆదాయం కనిపించినప్పుడే దాన్ని నిజమైన అభివృద్ధిగా పరిగణించగలమని అన్నారు.

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉంటూ నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి కోరారు. సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో అహర్నిశలు కృషి చేస్తున్న అన్ని స్థాయిల జర్నలిస్టులందరికీ సకాలంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు, ప్రభుత్వమే స్వయంగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా విధి నిర్వహణలో ఉండే పాత్రికేయుల సొంతింటి కలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దీనికి తోడు జర్నలిస్టులందరికీ నగదు రహిత ఆరోగ్య బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, వృత్తిపరమైన అక్రిడిటేషన్లను ఎలాంటి ఆంక్షలు లేకుండా సత్వరమే మంజూరు చేయాలని కోరారు. ఆపదలో ఉన్న జర్నలిస్టుల కుటుంబాలకు భద్రత కల్పించేలా ప్రభుత్వం తరఫున ఒక ప్రత్యేక సంక్షేమ నిధిని సైతం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన స్పష్టం చేశారు.

కార్యక్రమంలో సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేసిన అభ్యర్థి నున్నా రవికుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్రావు, జిల్లా కార్యదర్శి శ్రీరామ నేనిమణి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ ఆల్లిక అంజయ్య, ఎండోమెంట్ జిల్లా కన్వీనర్ వీరభద్ర ప్రసాద్ , కుమిలి శ్రీనివాస్, రుద్రగాని మాధవ్ , అంకిత పాపారావు, పిట్టల వెంకట నరసయ్య, వెంకన్న, గోపి , కోటి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీల పై నిరసన కార్యక్రమం..

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** హఫీజ్ పేట్ డివిజన్ పరిధి లోని ఆల్విన్ కాలనీలో ఆదివారం రోజున కాంగ్రెస్ వి ఆరు గ్యారంటీలు కాదు.. కాంగ్రెస్ వి ఆరు మోసపూరిత హామీలు అనే నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు.ఈ సందర్భంగా బాకీ కార్డులు, ప్లే కార్డులు ప్రదర్శిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, వాటిని ఎప్పటిలోగా అమలు చేస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక భృతి, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి /షాదీ ముబారక్ పథకాలలో తులం బంగారం, విద్యార్థినులకు స్కూటర్లు, గృహజ్యోతి పథకం, అర్హులైన పేదలకు సొంత ఇళ్లు వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిందని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో మహిళలు, విద్యార్థులు, పేద కుటుంబాలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుంది. ప్రజల తరఫున మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది అని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేట ర్లు హాఫీజ్పేట్ డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ వాలా హరీష్ రావు, మల్లారెడ్డి, సంగారెడ్డి, శేఖర్ గౌడ్, ఎండి జమీర్ జనార్దన్ గౌడ్ , బాబు మోహన్ మల్లేష్, సాబీర్ మేహరాజ్, రాజ్, రమేష్



నాయకులు,ఉద్యమకారులు,మహిళలు, యువకులు ముఖ్యంగా ఆల్విన్ కాలనీ బి ఆర్ ఎస్ నాయకులు వెంకట్ యాదవ్,కిషన్ రావ్, రవీందర్ రెడ్డి,నాగభూషణం సుదర్శన్, రాజు,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్మిక సంఘ భవనం ప్రారంభించిన జెఏసి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు తన్నీరు శ్రీరామ్

**కూకట్పల్లి, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** కూకట్పల్లి న్యూ బాలాజీ నగర్ లో నూతన కార్మిక సంఘం భవనము ప్రారంభించారు. శ్రీ నవయుగ నిర్మాణ కార్మిక వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్టర్ నెంబర్ 831 /2026. ఈ కార్యక్రమంలో జెఏసి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు తన్నీరు శ్రీరామ్, ఉపాధ్యక్షులు మల్లె సుబ్బారావు, జనరల్ సెక్రెటరీ తన్నీరు శేషారావు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.అధ్యక్షులు బి. అచ్చయ్య, ఉపాధ్యక్షుడు కే. నాగరాజు, కోషాధికారి ఏ. రాజు, జనరల్ సెక్రెటరీ బి. ప్రదీప్, పి. శ్రీనివాసరావు, భాస్కర్, జయరావు, బ్రహ్మయ్య, ఎర్రన్న సత్తిబాబు, కృష్ణారెడ్డి, శ్రీకాంత్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## కాలనీల సమస్యలపై అట్టేపల్లి రామప్రభు పర్యటన

**మియాపూర్, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** టి ఎన్ నగర్, ఎఫ్ సి ఐ, విడియా కాలనీల్లో అట్టేపల్లి రామప్రభు పర్యటించి స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రధానంగా డ్రైనేజీ సమస్యలు, అధ్వానంగా మారిన రోడ్లు, వీధి దీపాల కొరత తదితర సమస్యలను రామప్రభు దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన స్థాయిలో పరిష్కారం కాలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలను విన్న అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ ప్రజలకు అండగా నేను ఉన్నాను. రోజువారీ రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రోడ్లపై అవసరమైన తాత్కాలిక మరమ్మతులు, లెవలింగ్ వంటి పనులను నా స్వంత ఖర్చులతో వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాను. వీధి దీపాల సమస్యను కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చూస్తాను.డ్రైనేజీ, శాశ్వత రోడ్ల నిర్మాణం వంటి ప్రభుత్వ పరిధిలోని పనులను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని, త్వరితగతిన పరిష్కారం అయ్యేలా నా వంతు కృషి చేస్తాను. ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి" అని హామీ ఇచ్చారు.కాలనీల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలపై కేవలం హామీలు



ఇవ్వడం కాకుండా, నా పరిధిలో ఉన్న పనులను వెంటనే చేపట్టి, మిగతా సమస్యలను అధికారుల సమన్వయంతో పరిష్కరించడమే తన లక్ష్యమని రామప్రభు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టి ఎన్ నగర్, ఎఫ్ సీ ఐ, విడియా కాలనీ వాసులు జయంశంకర్,చంద్రమౌళి, గంగాధర్, చిన్న, నర్సింహ్లు, బాలరాజు, శ్రీను, మహేందర్, ప్రవీణ్, మహేష్, కళ్యాణ్, సత్యసాయి, హనుమంతు, బబ్లు, చరణ్, కార్తీక్, సాయి, ప్రభాకర్, అశోక్, రంగ, రాజు, సునీల్, నీరజ్, వి శాల్, జగదీష్, సచిన్, విష్ణు, లడ్డూ, ఉదయ్ ఎ ఆర్ పి టీమ్ సభ్యులు దయాకర్, సోమేశ్వర్, హరినాథ్, శ్రీనివాస్, రమేష్, రాజు, వినీత్, ప్రశాంత్, అజయ్, పాండు లు పాల్గొన్నారు.

## డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ను కలసిన ప్రారంభం కానున్న సుప్రజా హాస్పిటల్స్ మేనేజ్మెంట్..



**మియాపూర్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** మియాపూర్ లొ త్వరలో ప్రారంభం కానున్న సుప్రజ హాస్పిటల్స్ మేనేజ్మెంట్ వారు మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు , ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ని వారి కార్యాలయం లో మర్యాద పూర్వకం గా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సుప్రజ హాస్పిటల్స్ వారు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కి నూతనం గా ఏర్పాటు చేస్తున్నటువంటి హాస్పిటల్ కి సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మియాపూర్ రానున్న రోజుల్లొ హెల్త్ హబ్ గా తయారు అవుతుంది అని తెలిపారు. అలాగే హాస్పిటల్ యాజమాన్యానికి వారికి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ఆసుపత్రి ప్రారంభించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని ఆకాంక్షించారు. మా ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో సుప్రజ హాస్పిటల్స్ వారితో కలసి వైద్య సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు.

## వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

### - గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశంలో సీఐ గురువయ్య గౌడ్





**జీనోమ్ వ్యాలీ, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** రాబోయే వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని జీనోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్ కోరారు. ఆదివారం జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ గురువయ్య గౌడ్ మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌లు జరగకుండా వైరింగ్, విద్యుత్ పరికరాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు.మండపాల ఏర్పాటుతో ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సౌండ్ సిస్టమ్ వినియోగంలో ప్రభుత్వం, పోలీసుల నిబంధనలు పాటించాలని, రాత్రి వేళల్లో శబ్ద కాలుష్యం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఐ గురువయ్య గౌడ్ సూచించారు. ఉత్సవాల నిర్వహణలో పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

## ప్రజలకు వైద్య సేవలు నాణ్యతతో అందించడమే మా లక్ష్యం

### - మైత్రి డెంటల్ హాస్పిటల్ సిఎండి మైత్రి రెడ్డి.



**హైదరాబాద్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** హైదరాబాద్ పట్టణ కేంద్రంలో వైద్య సేవల నిమిత్తం ప్రారంభమైన ఆస్పిటల్ అందరికీ సేవ అందించే విధంగా ముందుంటామని అన్నారు.నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని మైత్రి డెంటల్ హాస్పిటల్స్ సీఎండీ మైత్రీ రెడ్డి అన్నారు.హైదరాబాద్ కుత్బుల్లాపూర్ లో మైత్రీ డెంటల్ హాస్పిటల్స్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద ప్రారంభించారు.కుత్బుల్లాపూర్ ప్రజలకు అందుబాటులో మైత్రీ డెంటల్ హాస్పిటల్ మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల అభిమానం చూరగొనాలని ఎమ్మెల్యే వివేకానంద పిలుపునిచ్చారు.హైదరాబాద్ చింతల్ లో తమ మొదటి బ్రాంచ్ ను నిర్వహిస్తుండగా, కుత్బుల్లాపూర్ లో రెండవ బ్రాంచ్ ను ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని మైత్రీ రెడ్డి అన్నారు.

## వాసవి క్లబ్ వారోత్సవాల సందర్భంగా మయూరి నగర్ లో విలేజ్ గేమ్స్ నిర్వహణ..



**మియాపూర్, సెప్టెంబర్ 06, నేటి శుభోదయ :** వాసవి క్లబ్ వారోత్సవాల సందర్భంగా మయూరి నగర్ క్లబ్ సేవా కార్యక్రమాలతో పాటు విలేజ్ గేమ్స్ క్లబ్ సభ్యులందరికీ గత వారం రోజులుగా పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో విజేతలుగా గెలిచన అందరికీ మయూరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో శనివారం సెప్టెంబర్ 5 సాయంత్రం ప్రశంసా పత్రాలతో పాటు మెడల్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ పచ్చి పులుసు దుర్గా శ్రీనివాస్ రావు, రీజనల్ చైర్మన్ బంగారు తిరపన్న , క్లబ్ అధ్యక్షులు వెలిచల సదానందం , క్లబ్ ప్రధాన కార్యదర్శి కె.వీ.వీ.యన్.యస్. రామ మూర్తి , క్లబ్ కోశాధికారి అడ్డేపల్లి బ్రహ్మ ప్రకాష్, విలేజ్ గేమ్స్ ఇన్చార్జ్ వంశీ కృష్ణ పోశెట్టి పాల్గొన్నారు. వారోత్స వాల లో భాగంగా పాత్రికేయ మిత్రులు బండి రామకృష్ణ, అక్షిత పేపర్ శేరిలింగంపల్లి ఇన్చార్జ్ ని మరియు శివ శ్రావణ బాబు, ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్ లకి సన్మానం చేయడం జరిగింది.గ్రామీణ ఆటల పోటీలు పెట్టడం జరిగింది. శటిల్, బొంగరాల ఆట, స్కిప్పింగ్, పతంగీలు ఎగరేయటం, చదరంగం, క్యారమ్స్, స్లోవాక్ పోటీలు నిర్వహించినారు.

## వైద్య సహాయానికి రూ.4 లక్షల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**పినపాక, సెప్టెంబర్ 06, నేటి శుభోదయ :** గుండాల మండలం గుండాల గ్రామానికి చెందిన నర్మదాస్ సాధన్ కు వైద్య చికిత్స నిమిత్తం రూ.4 లక్షల విలువైన ఎల్ ఓ సి ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మణుగూరులో అందజేశారు.ప్రజలకు ఆపద సమయంలో అండగా నిలవడమే తన ప్రధాన లక్ష్యమని, పినపాక నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## యువత ఆధ్యాత్మికత వైపు దృష్టి పెట్టాలి



**హన్మకొండ, సెప్టెంబర్ 06, నేటి శుభోదయ :** నేటి యువత ఆధ్యాత్మికత వైపు దృష్టి సారించి, యోగా ద్వారా మానసిక స్థిరత్వాన్ని పెంపొందించుకోవాలని హసన్‌పర్తి మీడి యా పాయింట్ అధ్యక్షుడు ఎలుక రాజు సదానందం సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్య సమాజ్ మందిరంలో నిర్వ హించిన సన్మాన కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియాకు ఆకర్షితులై యువత తాత్కాలిక వ్యస నాలకు బానిసలు కాకుండా చిన్నతనం నుంచే పిల్లలను ఆధ్యాత్మికత, యోగా వైపు మళ్లించేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు. ఆర్య సమాజ్ కార్యక్రమాల ద్వారా యువతను సన్మా ర్గంలో నడిపించాలని సూచించారు.కార్యక్రమంలో సదానందంతో పాటు శీలం పృథ్వీరాజ్, పిట్టల కుమారస్వామి, కందగట్ల కుమారస్వామి, గుండ మిది రాజేందర్, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులను సన్మానించారు. ఆర్య సమాజ్ అధ్యక్షుడు పోలం రవీందర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బసవేశ్వర ప్రాంగణంలో నూతన దుకాణాల సముదాయానికి భూమిపూజ





**సంగారెడ్డి, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో బసవేశ్వర ప్రాంగణంలో నూతన దుకాణాల సముదాయ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజ అధ్యక్షులు గందిగరాజు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సమాజ అధ్యక్షులు గందిగరాజు మాట్లాడుతూ, వీరశైవ లింగాయత్ సమాజానికి నూతన దుకాణాల సముదాయం నిర్మాణం ద్వారా మరింత ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ఈ ఆదాయంతో సమాజ అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సమాజ కార్యనిర్వహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్, అడ్వకేట్, సమాజ సభ్యులు రాచప్ప, రమేష్, రవి, సురేష్, శేఖర్, సతీష్, షాబాద్ వీరన్న, విశ్వనాథ్, ప్రవీణ్, లోకేష్, మల్లేశం, వీరు, వైద్యనాథ్, నాగు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ఆరోగ్యమే లక్ష్యం, మెడికల్ క్యాంప్ నిర్వహణ

### వాసవి క్లబ్ శివాలయం స్ట్రీట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం





**ఖమ్మం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా వాసవి క్లబ్ శివాలయం స్ట్రీట్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. వాసవి క్లబ్ శివాలయం స్ట్రీట్ అధ్యక్షులు మారెమల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శిబిరానికి హాజరైన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) హెచ్ –2843 నేషనల్ కౌన్సిల్ మెంబర్స్ కొదుమూరు జగన్నాథం, ఎలుగోటి వెంకట్ (విఆర్ఎం మీడియా ఛానల్ సీఈఓ) ముఖ్య అతిథులుగా హాజరై మెడికల్ క్యాంప్‌ను అభినందించారు.ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలను అందించేందుకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అందరి సహకారంతో మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు.

## మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

### ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో బీఆర్ఎస్, బీజేపీ నుంచి పలువురు నాయకుల చేరిక

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని దుర్గానగర్, దొడ్లబస్తీలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.స్థానికంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ సమష్టిగా పనిచేయాలని మైనంపల్లి హనుమంతరావు సూచించినట్లు నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి విధానాల పట్ల ఆకర్షితులై పలువురు ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాములు, నూనె లక్ష్మణ్, గంగారాం, మహంకాళి, వెంకటేష్, శేఖర్, శ్రీనివాస్, యాదగిరి, సాయికుమార్, రాజేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన



నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్‌కుమార్, బి–బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, ఏకే మురుగేష్, గుండా నిరంజన్, జీడీ సంపత్‌గౌడ్, సత్యమూర్తి, బాబు సత్యనారాయణ, వినోద్ యాదవ్, రాందాస్, సంతోష్ ముదిరాజ్, ఆశా, రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో కన్నుల పండుగగా గణేష్ ఆగమన్ వేడుకలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లిలో గణేష్ ఆగమన్ 2026 వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. శివరాంపల్లి కా రాజా ఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను అసోసియేషన్ అధ్యక్షుడు పలకల సాయిచంద్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు పలకల సాయిచంద్ మాట్లాడుతూ, గత నాలుగు సంవత్సరాలుగా గణేష్ ఆగమన్ వేడుకలను ఎంతో వైభవంగా, కన్నుల విందుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకల కోసం అసోసియేషన్ సభ్యులు సుమారు 30 మంది భక్తిశ్రద్ధలతో కలిసి పనిచేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ నగరంలోనే అత్యంత వైభవంగా ఆకర్షణీయ లైటింగ్ సెట్టింగ్స్ తో ఈ గణనాథుడికి శివరాంపల్లి కా రాజా అని నామకరణం చేసి వేడుకలు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ ఆగమన్ వేడుకలకు వేలాది మంది భక్తులు తరలివచ్చి విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తీసుకున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా విచ్చేసి గణనాథుడి



ఆశీర్వాదం తీసుకున్నారని పలకల సాయిచంద్ పేర్కొన్నారు.

# ధర్పల్లి ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు.. ఉద్యమ బలోపేతానికి నాయకుల పిలుపు

**నిజామాబాద్ రూరల్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలోని మాదిగ సంఘం హాల్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల మండల స్థాయి నూతన కమిటీ నిర్మాణ సదస్సు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ధర్పల్లి మండల ఇంచార్జీ నక్క రాజేందర్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా ఇంచార్జీ మాసాయిపేట యాదగిరి మాదిగ, విశిష్ట అతిథిగా ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇంచార్జీ గంధమల నాగభూషణం మాదిగ, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాసాయిపేట యాదగిరి మాదిగ మాట్లాడుతూ, మాదిగల హక్కుల సాధన, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎమ్మార్పీఎస్ నిరంతరం ఉద్యమిస్తోందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలు నిజమైన అర్హులకు పూర్తిస్థాయిలో అందేలా ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఎమ్మార్పీఎస్‌ను మరింత పటిష్టం చేయడమే ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి ఉద్యమ లక్ష్యాల సాధన కోసం ఐక్యంగా, క్రమశిక్షణతో పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎమ్మార్పీఎస్ సిరికొండ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన



కమిటీ సభ్యులు మండలంలోని ప్రతి గ్రామంలో సంఘాన్ని విస్తరించి, మాదిగల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ డిచ్పల్లి మండల ఇన్చార్జ్ నర్సయ్య మాదిగ ఇందలవాయి మండలం ఇంచార్జ్ కిష్టయ్య మాదిగ సిరికొండ మండల ఇన్చార్జ్ దీపక్ మాదిగ నాయకులు, కార్యకర్తలు, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్త గ ఏర్పడిన కమిటీ అధ్యక్షుడు, పూసిన భాస్కర్ఉపాధ్యక్షుడు, నూత్పల్లి కిరణ్ప్రధాన కార్యదర్శి, తెడ్డు సాయికుమార్కార్యదర్శి,తెడ్డు రవిసహాయ కార్యదర్శి పూసీన సందీప్కోశాధికారి ఒడ్డెటి సుమన్అధికార ప్రతినిధి,రాంచందర్ సభ్యులు:సిరికొండ గణేష్ మేతరి నర్సయ్య తేడ్డు శ్రీనివాస్ నూత్పల్లి భూమయ్య గుండా విజయ్ నల్లూరి గంగనర్సయ్య

# పల్లెల్లో సమస్యలు.. పారిశుద్ధ్యం పడకేసింది

**- కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై కొండారెడ్డిపల్లిలో బీఆర్ఎస్ నిరసన**

**కేశంపేట, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, యువనాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు, అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నాయకులు ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినప్పటికీ పల్లెల్లో మౌలిక సమస్యలు పరిష్కారం కాలేదని వారు ఆరోపించారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపునిచ్చినట్లు



నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ చేస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరును ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి గ్రామాల్లో పారిశుద్ధ్యం, మౌలిక వసతులను మెరుగుపరచాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

# టోటల్ ఎనర్జీస్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్

**కర్మాన్ ఘాట్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** బైరాములగూడలో శ్రీపాద ఫ్యూయల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టోటల్ ఎనర్జీస్ ఆటో ఎల్పీజీ గ్యాస్ బంక్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, చీకోటి ప్రవీణ్, పీఎం సాయి ప్రసాద్, ముఖ్య అతిథులుగా హాజరై బంక్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎల్పిజి బంక్ నిర్వాహకులు భరత్ యాదవ్, తరుణ్ సంతోష్‌లకు వారు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన టోటల్ ఎనర్జీస్ ఆటో ఎల్పీజీ బంక్ ద్వారా వాహనదారులకు మెరుగైన సేవలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, వంశిధర్ రెడ్డి, నాగరాజు, సురేష్ యాదవ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నేతకు తీవ్ర గాయాలు

**- ప్రమాదకర స్థితిలో రమేష్.. మెరుగైన వైద్యం కోసం తరలింపు**

**మహబూబాబాద్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం చింతపల్లి తండాకు చెందిన రమేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఖమ్మం జిల్లా పల్లెగూడెం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రమేష్‌ను స్థానికులు, కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు సమాచారం. మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచన మేరకు ఇతర ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది.రమేష్‌కు స్థానికంగా రాజకీయంగా కూడా పరిచయం ఉంది. గత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన స్వల్ప మెజార్టీతో ఓటమి పాలయ్యారు. ఎన్నికల సమయంలో గ్రామంలో చురుకుగా పనిచేసిన ఆయనకు స్థానికంగా మంచి పరిచయాలు ఉన్నట్లు తెలుస్తోంది.



# బలపాలలో అన్నప్రాసన వేడుక

**- చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ శ్రేణులు**



**మహబూబాబాద్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** కురవి మండలం బలపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, నిత్యం ప్రజాసేవలో ముందుండే అంబటి వెంకటనారాయణ ఇంట ఈరోజు సంతోషం వెల్లివిరిసింది. ఆయన ప్రియమైన మనవడు చిరంజీవి ఆర్యన్ రామ్ అన్నప్రాసన మహోత్సవం వేడుకగా, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు.చిన్నారి ఆర్యన్ రామ్ కు తొలిసారి అన్నం తినిపిస్తున్న ఈ శుభ తరుణాన్ని పురస్కరించుకుని, కురవి నియోజకవర్గ కాంగ్రెస్ కుటుంబం మొత్తం ఒకచోట చేరింది.ఈ పసిబాలుడిని హృదయపూర్వకంగా ఆశీర్వదించడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు తరలివచ్చారు. వేడుకకు విచ్చేసిన డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గౌరవ శ్రీ బడి శ్రీనివాస్ గౌడ్ , మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి మరియు గుండ్రతిమడుగు PACS చైర్మన్ గౌరవ శ్రీ గార్లపాటి వెంకట్ రెడ్డి చిన్నారిని ఎత్తుకొని ముద్దాడి, నిండు మనసుతో దీవించారు.వారితో పాటు కురవి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అవిరే మోహన్ రావు కురవి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర కుమార్ , కురవి గ్రామ మాజీ సర్పంచ్, బానోత్ తుకారాం నాయక్ , కురవి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, దళిత రత్న దైద భద్రయ్య , కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యామల శ్రీనివాస్ తదితర నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకకు మరింత శోభను తెచ్చారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... వెంకటనారాయణ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషి మరువలేనిదని కొనియాడారు. చిన్నారి ఆర్యన్ రామ్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.చివరిగా అంబటి కుటుంబ సభ్యులు తమ ఆనందంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# సమయపాలన పాటించని బిఎల్వోలు

**ఖమ్మం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** సర్ ప్రక్రియలో భాగంగా మార్పులు చేర్పులు చేసుకునేందుకు నోటీసులు ఓటర్లకు జారీ చేయడం జరిగింది. దాని ప్రకారం వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో మార్పుల విషయమై కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. రోజుకు కొంత మంది చొప్పున ఓటర్లకు మార్పులు చేర్పులు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. అందులో ప్రక్రియలో భాగంగా ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రక్రియ కొనసాగుతుంది. కొన్ని కొన్ని పోలింగ్ బూత్ లో ఏర్పాటు చేసిన సర్ బి ఎల్ ఓ లు నిర్ణీత సమయానికి రాకపోవటం వల్ల గంటలకొద్దీ వేచి చూడాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఉద్యోగస్తులు, వ్యాపారులు, డాక్టర్లు, ఇతర వృత్తుల వాళ్ళు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్పులు చేసుకోవాలని ఓటర్లకు ఫోన్ చేసి మారు నిర్ణయించిన తేదీకి బిఎల్వోలు అధికారులు రాకపోవటం పట్ల సర్వత్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.

# శ్రావణమాసంలో భక్తిభావం నింపుతున్న భజనలు.



**కొత్తపేట, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** చత్రపతి శివాజీ మరాఠా మండల్, సంత్ ముక్తాబాయ్ భజన్ మండల్ ఆధ్వర్యంలో కొత్తపేట డివిజన్‌లోని శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం భజన కార్యక్రమం నిర్వహించారు.గత నాలుగేళ్లుగా శ్రావణమాసంలో మండలి ఆధ్వర్యంలో భజనలు, కీర్తనలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కులదైవాలను కొలుస్తూ భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సనాతన సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించేందుకు మండలి కృషి చేస్తోందన్నారు.యువతను సైతం ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడమే లక్ష్యమన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ వాడేకర్ , రామ్ శేఖర్ బలరాం, బ్రదర్ సుభాష్ బేలూరే, సాధురం బోడె, ఏం రాజేందర్ రాంపాటి, కుమార్ పాటిల్, నివృర్తి కాలే, సునీత కాలే, విజయ, సంగీత, వనిత, బ్రదర్ రాధిక కన్నే,సంగ్రామ్ ఆటో మెటిక్ సోషల్ మీడియా ఇన్చార్జి రంగారెడ్డి జిల్లా తదితరులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కల సాకారం

- మారెళ్ళపాడు లిఫ్టులో గోదావరి పరవళ్లు
- 16 వేల ఎకరాలకు సాగునీరు
- మంత్రి తుమ్మల కృషికి ఫలితం
- విజయవంతమైన ట్రయల్ రన్
- రైతన్నల్లో హర్షాతిరేకాలు
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యక్ష పర్యవేక్షణతోగడువులోగా పూర్తి



**ఖమ్మం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** మణుగూరు, అశ్వాపురం మండలాల రైతుల కళ్లలో దశాబ్దాలుగా మెరుస్తున్న ఆశ నేడు సాకారమైంది. వానలు సరిగా కురవక, భూగర్భ జలాలు అడుగంటి బీడుగా మారిన భూములకు గోదావరి తల్లి నీరు అందించాలన్న రైతన్నల చిరకాల వాంఛ మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రూపంలో నెరవేరింది. ఈ పథకం ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తి కావడంతో మణుగూరు, అశ్వాపురం మండలాల పరిధిలోని 16 వేల ఎకరాలకుపైగా ఆయకట్టుకు ఇక సాగునీటికి కొదవ ఉండదన్న భరోసా లభించింది.

**మంత్రి తుమ్మల కృషి ఫలించింది**

సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన నాటి నుంచే ఈ ప్రాంత రైతుల గోడు తెలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తుమ్మలచెరువుతో పాటు అశ్వాపురం మండలాన్ని సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో మారెళ్ళపాడు ప్రాజెక్టు ప్రతిపాదనలకు ప్రాణం పోశారు. మొదటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్నప్పుడే అంచనాలు రూపొందించి, రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రతిపాదనలకు మంజూరు తెప్పించారు. అప్పటి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు శంకుస్థాపన చేసినా, ప్రభుత్వం మారడంతో ప్రాజెక్టు మూలనపడుతుందేమోనని రైతులు ఆందోళన చెందారు. అయితే రైతు పక్షపాతిగా పేరున్న తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రి కావడంతో పరిస్థితి మారింది. ఒకటికి పదిసార్లు ప్రాజెక్టును సందర్శించి, అధికారులను పరుగులు పెట్టించి పనులు పూర్తి చేయించారు.

**ఎమ్మెల్యే నిరంతర పర్యవేక్షణ**

పనులు గడువులోగా పూర్తయ్యేలా చూడాలంటూ మంత్రి తుమ్మల.. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు బాధ్యత అప్పగించారు. ఆగస్టు నెలాఖరుకల్లా తుమ్మలచెరువుకు నీళ్లు అందించి తీరాలన్న మంత్రి ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దాదాపు 20 రోజులపాటు రేయింబవళ్లు ప్రాజెక్టు వద్దే మకాం వేసి పనులను స్వయంగా పర్యవేక్షించారు. ఫలితంగా నిర్ణీత గడువులోగానే ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయింది.

**రైతుల్లో ఆనందోత్సాహాలు**

దశాబ్దాల కల నెరవేరడంతో తుమ్మలచెరువు ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన పనులను సైతం యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ఇంకా సాగునీరు అందని ఆయకట్టు రైతులను ఆదుకోవాలని రైతుల తరఫున పినపాక నియోజకవర్గ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, తుమ్మల వీరాభిమాని కోలేటి భవానీ శంకర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు.

**ప్రాజెక్టు ముఖచిత్రం**

మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మణుగూరు, అశ్వాపురం మండలాల్లోని సుమారు 16,180 ఎకరాలకు సాగునీరు అందనుంది. రూ.113.17 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పథకంలో మెయిన్ కెనాల్ పొడవు 9.850 కి.మీ. ఉండగా, తొలిదశలో 7 వేల ఎకరాలకు నీరందించే ఏర్పాట్లు చేశారు. సీతారామ మెయిన్ కెనాల్ నుంచి ఎత్తిపోతల ద్వారా ఈ నీటిని అందిస్తారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతర పర్యవేక్షణతో ప్రాజెక్టు తుది రూపు సంతరించుకుంది.

## మణికొండలో భగీరథ సగర సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 06, నేటి శుభోదయ :** మణికొండలో నూతనంగా నిర్మించిన భగీరథ సగర ఉప్పర సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, భగీరథ సగర ఉప్పర సంఘం సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కమ్యూనిటీ హాల్ సంఘం సభ్యుల సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు, సమావేశాలకు, ఇతర శుభకార్యాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో భగీరథ సగర ఉప్పర సంఘం నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్తాపూర్ లో అన్నదాన కార్యక్రమం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** పవిత్ర శ్రావణ మాస చివరి వారం సందర్భాన్ని పురస్కరించుకొని అత్తాపూర్ సర్కిల్ లక్ష్మీరాంహారన్ అపార్ట్ మెంట్ వాసులు ఆదివారం ఇన్నర్ రింగ్ రోడ్డు చౌరస్తా హనుమాన్ దేవాలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు, లక్ష్మీరాంహారన్ అపార్ట్ మెంట్ వాసులు మనోజ్ గుప్తా, సంజయ్, పవన్, మోహిత్ అగర్వాల్, హితేష్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



**హన్మకొండ, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించు కుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని హన్మకొండ లోని రెడ్‌క్రాస్ ప్రాణం సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. కార్య క్రమానికి కొమురయ్య పెండ్యాల అధ్యక్షత వహించగా, బూర రామ చందర్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ విజయ చందర్ రెడ్డి హాజరై, తన గురువుల సూచనలతోనే వైద్య వృత్తిని ఎంచు కున్నానని, గురువుల సేవలను స్మరించుకున్నా రు. ఈ సందర్భంగా 12 మంది సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయులను శాలు వాలతో ఘనంగా సన్మానిం చారు. నిర్వహించిన క్యారమ్ డబుల్స్ పోటీల్లో విజేతలుగా వల్లపురెడ్డి అశోక్‌రెడ్డి, వేముల సాంబయ్య, రన్నర్స్‌గా బూర రామచందర్, రంగ రాజు గోవర్దన్ నిలిచారు. వారికి జ్ఞాపికలను ముఖ్య అతిథి అందజేశారు. అలాగే పీవీ శ్రీనివాసరావు, మట్టపల్లి భిక్షపతి క్యారమ్ బోర్డులు, స్టాండ్లు తదితర సామగ్రిని విరాళంగా అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సుమారు 65 మంది సీనియర్ సిటిజన్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు. గిరబోయిన రాజేందర్ వందన సమర్పణ చేశారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** మంథని మండలం స్వర్ణపల్లి గ్రామంలో జంగా బుచ్చమ్మ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి మరియు ఆరెంద గ్రామంలో మాసిరెడ్డి భూమరెడ్డి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి మరియు గుంజపడుగు గ్రామంలో ఇందారపు రాజమలమ్మ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి , ఆవిడపు ఒదమ్మ ప్రథమ వర్థంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి మరియు చింతం రాజేశ్వరి ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.

## పల్లె చెరువు హత్య కేసులో ముగ్గురి అరెస్టు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** పల్లె చెరువు వద్ద జరిగిన హత్య కేసును మైలార్ దేవ్ పల్లి పోలీసులు ఛేదించారు. ఫిర్యాదుదారుడు మహ్మద్ ఖాజా మియా ఇంటి వద్ద ఉంటున్న లిమ్రా రెసిడెన్సీ వాసి. తన కుమారుడు మహ్మద్ ఖాజీ సోహైల్ హత్యకు గురైనట్లు సెప్టెంబర్ 2న ఫిర్యాదు చేశాడు. మృతుడు మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ రౌడీ షీటర్. పాత కక్షలు, గంజాయి విక్రయ వివాదంలో బెదిరింపుల నేపథ్యంలో హత్యకు పథకం వేసినట్లు దర్యాప్తులో తేలింది. నిందితులు సయ్యద్ అర్షద్ అలియాస్ అల్తమాష్ చాకు అలియాస్ బడా ముజ్రిమ్, మహ్మద్ అబ్దుల్ రహీం, మహ్మద్ ఇషాక్ లు సెప్టెంబర్ 1 రాత్రి 9 గంటలకు మృతుడితో కలిసి మద్యం తాగారు. తరువాత అర్ధరాత్రి 2 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై పల్లే చెరువు వైపు తీసుకెళ్లి అబ్దుల్ కరీం ట్రేడర్స్ సమీపంలో కత్తులతో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆ తరువాత ఆధారాలు మాయం చేసేందుకు బట్టలు, కత్తులను వినాయక్ నగర్ కల్లు దుకాణం పక్కన చెత్తకుప్ప వద్ద కాల్చివేశారు. నిందితుల సమాచారం మేరకు రెండు పిడి లేని కత్తులు, ఒక కత్తి, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సయ్యద్ అర్షద్ పై గతంలో 13 కేసులు, అబ్దుల్ రహీం పై 2 కేసులు ఉన్నాయి. రాజేంద్రనగర్ డీసీపీ, చంద్రాయణగుట్ట ఏసీపీ ఆదేశాలతో మైలార్ దేవ్ పల్లి పోలీసులు సెప్టెంబర్ 6 మధ్యాహ్నం 3 గంటలకు నిందితులను అరెస్టు చేశారు.

# పొలానికి వెళ్లేదెలా?

- **బురద బాటలో కూరుకుపోతున్న ట్రాక్టర్లు.. సాగు పనులకు ఆటంకం**
- **'మేము వ్యవసాయం ఎలా చేసుకోవాలి?'**
- **సూరయ్యపల్లి రైతుల ఆవేదన**



**మంథని, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** వానాకాలం సాగు పనులు ఊపందుకున్న వేళ సూరయ్యపల్లి రైతులకు పొలం బాటలే పెద్ద సమస్యగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలతో వ్యవసాయ పొలాలకు వెళ్లే దారులు బురదమయమై అధ్వానంగా మారడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాక్టర్లు సైతం బురదలో కూరుకుపోతుండటంతో సాగు పనులు ముందుకు సాగడం లేదని రైతులు వాపోతున్నారు.విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లను పొలాలకు తరలించేందుకు నానా అవస్థలు పడాల్సి వస్తోందని చెబుతున్నారు. బురదలో దిగబడిన ట్రాక్టర్లను బయటకు తీసేందుకు గంటల సమయం పడుతోందని, దీంతో అదనపు ఖర్చులు భరించడంతో పాటు విలువైన సమయం వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాలకు కనీస రహదారి సౌకర్యం లేకపోవడంతో పంట సాగు పనులు ఆలస్యమవుతున్నాయని పేర్కొంటున్నారు.'ట్రాక్టర్లే వెళ్లలేని దారుల్లో మేము వ్యవసాయం ఎలా చేసుకోవాలి?' అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పొలం బాటలకు గ్రావెల్ లేదా మొరం పోసి తాత్కాలికంగా రాకపోకలకు అనుకూలంగా మార్చాలని, శాశ్వతంగా రహదారి నిర్మాణం చేపట్టి తమ సమస్యను పరిష్కరించాలని సూరయ్యపల్లి రైతులు కోరుతున్నారు.

## ఆటో కార్మికుల హక్కుల కోసం హామీల అమలు కోసం

# మనమంతా ఒక్కటై పోరాడుదాం

- **ఆటో కార్మికుల హామీల అమలుకు బీఆర్ఎస్ పోరుబాట.**
- **కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి**
- **ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి డిమాండ్.**




**చైతన్యపురి, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి దిశానిర్దేశం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎల్‌బీనగర్ భారస పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చైతన్యపురి డివిజన్ పరిధిలోని బాబు కాంప్లెక్స్ నుండి చైతన్యపురి వరకు ఆటో కార్మికుల మద్దతుగా పోరుబాట కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆటో కార్మికులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆటో నడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్న,కార్మికులపై భారం పెంచకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారి సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు.ముఖ్యంగా పలు ప్రధాన డిమాండ్లు తెలిపారు. దానిలో భాగంగా ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,ఆటో కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని,ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని,ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని తెలిపారు.అనంతరం సుధీర్ రెడ్డి ఆటో నడుపుతూ, భారీ ఆటో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఇట్టి పోరుబాట కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిన్నారం విఠల్ రెడ్డి,కొప్పుల విఠల్ రెడ్డి,పద్మ నాయక్ డివిజన్ల భారస పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,లింగాల రాహుల్ గౌడ్,ఓరుగంటి వెంకటేష్,చంద్రశేఖర్ రెడ్డి,విశ్వప్రేమ్ కుమార్,శివ ప్రకాష్ మరియు పలువురుఆటో కార్మికులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం




**ఖమ్మం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం 3150 , ఉపాధ్యాయ దినోత్సవ సందర్భముగా ఆదివారం రోటరీ కమ్యూనిటి సెంటర్ నందు ఖమ్మం రోటరీ క్లబ్ అధ్యక్షులు హరి శ్రీనివాస్ అధ్యక్షతన విద్యా రంగములో విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులను సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా ఆసీస్టెంట్ ఆఫ్ కమిషనర్ పోలీస్, సైబర్ క్రైమ్, ఖమ్మం సి.హెచ్.ఆర్.వి. ఫణీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అవార్డు పొందిన ఉపాధ్యాయులను, అధ్యాపకులను సన్మానించి అనంతరం సమాజంలో జరుగుతున్న అనేక రకములైన సైబర్ మోసముల వలన ప్రజలు ఏ విధంగా ఆర్థికంగా, అనేక విధములుగా నష్టపోవుచున్నారో తమ ఉపన్యాసములో సోదాహరణముగా వివరిస్తూ , సైబర్ మోసముల నుండి ఎలా కాపాడుకోవాలో తెలిపారు . ఈనాటి ఈ సమావేశంలో రోటరీ క్లబ్ పి.డి. జి. మల్లాది వాసుదేవ్ , అసిస్టెంట్ గవర్నర్ కోటేరు వెంకటరెడ్డి , ప్రధాన కార్యదర్శి ఎన్ వి ఎన్ ఎస్ ఎన్ ప్రసాద్ , కోశాధికారి సిహెచ్ రామకృష్ణ , రోటరీ ట్రస్ట్ బాధ్యులు డి. సాంబశివరావు , పసుమర్తి రంగారావు , ఐ. రామకృష్ణ , నల్లమోతు రవీంద్రనాథ్ , రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సభ్యులు , సన్మానం పొందిన ఉపాధ్యాయులు , అధ్యాపకులు వారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. సీతారామిరెడ్డి , బి. చంద్రిక , కె. శ్రీనివాసరావు , టి. రామనుజాచార్యులు , జి. శ్రీదేవి, జి. సుగుణ , కె. విజయలక్ష్మి , బి. రామారావు , డి. ప్రమీల, వి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులను సన్మానించుట జరిగింది. రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సర్వీస్ కోఆర్డినేటర్ పసుమర్తి రంగారావు రోటరీ క్లబ్ ఎంతో సేవలు చేసినందుకుగాను వారి దంపతులను కూడా ఆసీస్టెంట్ ఆఫ్ కమిషనర్ పోలీస్ ఫణేందర్ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది

## ఎలిమినేడులో ఘనంగా పోచమ్మ బోనాలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఆదివారం రోజున పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు ఉరదేవతలకు శివసత్తుల పూనకాలతో పోతురాజు ఆటలతో విన్యాసాలతో డప్పు వాయిద్యాలతో భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు అమ్మవారి దీవెనలతో వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి రైతుల ముఖంలో సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల అనుభవానికి దక్కిన గౌరవం

**రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రుద్రాణి**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపల్ గత 30 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తినీ ఎంచుకొని తమకంటూ ఒక గౌరవం సంపాదించుకొని స్కూల్ ని స్థాపించి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం స్థాయిలో అతి తక్కువ ఫీజులతో ఉత్తమ ఫలితాలను సాధిస్తూ స్కూలుని నడుపుతున్నారు.30 ఏళ్లుగా ఎన్నో ఆటుపోటులు, అడ్డంకులు, అవరోధాలు దాటుకొని ఈరోజు రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును డీఈవో చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందినందుకు సంతోషంగా ఉంది. ఎల్లప్పుడూ విద్యార్థులను తీర్చిదిద్దుతూ విద్యార్థులను మంచి మార్గంలో నడపడం కోసం నిరంతరం కృషి చేస్తాను.. అదేవిధంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేటట్టు కృషి చేస్తానని తెలిపారు ఈ అవార్డు నన్ను వరించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాను అని ఈ సందర్భంగా తెలిపారు.

## చుక్కాపూర్‌లో విస్తృతంగా పర్యటించిన

# సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



**తలకొండపల్లి, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ ఉమ్మడి గ్రామ పంచాయతీలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆదివారం విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల కల్పన కోసం రూ.1.70 లక్షల చెక్కును ఆలయ నిర్వాహకులు వెంకటేశ్వర శర్మకు అందజేశారు.అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న శివాలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.విద్యార్థులకు మెరుగైన వసతులు అనంతరం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన రాఘవేందర్‌రెడ్డి..పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సాయం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కర్రోలి దశరథంను రాఘవేందర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్య ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దశరథానికి తనవంతుగా తక్షణ ఆర్థిక సాయం అందించారు.నూతన గృహప్రవేశానికి హాజరు.చుక్కాపూర్ గ్రామ పర్యటన అనంతరం పాతకోట తండాలో నూతన గృహప్రవేశం చేసుకున్న కొర్ర రాజేష్ నాయక్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాలో సర్పంచ్ మాకం వీరేష్ లింగం, ఉప సర్పంచ్ లావణ్య శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య, సీనియర్ నాయకులు కాగుల కుమార్, నరసింహా, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం

## - 10న ఉద్యోగులసభకు ఖమ్మం నుంచి పెద్దఎత్తున తరలిరావాలి

## - టీజీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు

**ఖమ్మం, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, మహిళా ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ ఉద్యోగుల బహిరంగ సభను విజయవంతం చేయాలని టీజీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఈ నెల 10వ తారీఖున జరగనున్న ఉద్యోగుల సభకు మద్దతుగా టీజీఈ జేఏసీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో, జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ ఖమ్మంలో భారీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, మహిళా ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి టీజీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశం అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడారు.

**హైదరాబాద్ ఉద్యోగుల సభకు భారీగా హాజరు కావాలి : మారం జగదీశ్వర్**

జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ముందుగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఖమ్మం జిల్లా ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని, ఉద్యోగుల ఉద్యమాలకు ఖమ్మం జిల్లా ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యోగులే ఇప్పుడు తమ న్యాయమైన హక్కుల కోసం ఐక్యంగా పోరాడాల్సిన సమయం వచ్చిందన్నారు. 206 ఉద్యోగ సంఘాలతో టీజీఈ జేఏసీ ఏర్పడిందని, ప్రతి సంఘం సొంత ఎజెండాతో కాకుండా ఉమ్మడి ఎజెండాతో ముందుకు సాగాలని సూచించారు. విడి విడిగా పోరాటాలు చేయడం వల్ల కంటే జేఏసీ ఆధ్వర్యంలో అందరూ కలిసికట్టుగా ఉద్యమిస్తేనే సమస్యలకు బలమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. "జేఏసీకి నాయకుడిగా నేను ఒక విమానాన్ని నడుపుతున్నాను. ఆ విమానంలో జేఏసీకి చెందిన ప్రతి ఉద్యోగి ఉన్నారు. ఆ విమానాన్ని సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అందుకు మీ అందరి సహకారం అవసరం" అని మారం జగదీశ్వర్ ఉద్యోగులను ఉద్దేశించి ఉత్సాహపరిచారు. ఉద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగమని, ఉద్యోగులు–ప్రభుత్వం కలిసి పనిచేసినప్పుడే ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరుతాయని అన్నారు. ప్రతి నేల ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని ప్రభుత్వం చెప్పడం కొంచెం విడ్డూరంగా ఉంది. మొదటి తారీకు జీతం ఇవ్వడం అనేది ప్రభుత్వ బాధ్యత అని, ఉద్యోగుల కృషి వల్లే ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈనెల 10న హైదరాబాద్‌లో జరిగే సభకు ఖమ్మం జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. సభకు అనుమతి విషయంలో ఏదైనా సమస్య ఎదురైనా శాంతియుతంగా ముఖ్యమంత్రిని, వారు ఎక్కడ ఉంటే అక్కడ కలిసి తమ గోడును వినిపిస్తామని చెప్పారు. "ముఖ్యమంత్రి మా తల్లి, మా తండ్రి మా సమస్యలు, మా గోడు ఆయనకే వినిపిస్తాం" అని అన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన సుమారు రూ.12 వేల కోట్ల బకాయిలను జేఏసీ పోరాటాల ఫలితంగా ప్రభుత్వం చెల్లించడం సంతోషకరమన్నారు. హెల్త్ కార్డులు అందించడం కూడా స్వాగతించదగిన చర్యేనని, అయితే కొన్ని ఆసుపత్రుల యాజమాన్యాలు సక్రమంగా స్పందించకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని హెల్త్ కార్డుల ద్వారా ఉద్యోగులు మెరుగైన వైద్య సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ తదితర రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం అమలుపై తీసుకున్న చర్యలను పరిశీలించి, తెలంగాణలో కూడా నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి సీపీఎస్ రద్దుకు చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టపడి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని, పోరాటం నుంచి వచ్చిన నాయకుడిగా ఉద్యోగుల కష్టాలు, సమస్యలను అర్థం చేసుకుని న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని మారం జగదీశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ స్వయంగా పాటలు పాడుతూ ఉద్యోగులను ఉత్సాహపరిచారు. ఉద్యోగులు, సంఘాల నాయకులు పెద్దఎత్తున స్పందించి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**పీఆర్సీ వెంటనే ఇవ్వాలి, పెండింగ్ డీఏలు విడుదల చేయాలి : ఏలూరి**

టీజీఈ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ "ఖమ్మం ఉద్యమాల గుమ్మం. ఖమ్మం జిల్లా ఉద్యోగులకు ఉద్యమాలు కొత్త కాదు" అన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఖమ్మం జిల్లా ఉద్యోగులు క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. జేఏసీ ప్రకటించిన 64 డిమాండ్లలో అనేకం ప్రభుత్వం పరిష్కరించిందని, ఇంకా మిగిలిన ప్రధాన సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. పీఆర్సీ నివేదిక ఆలస్యం కావడంతో ఉద్యోగులు ఇప్పటికే సుమారు మూడు సంవత్సరాల పీఆర్సీ ప్రయోజనాన్ని కోల్పోయారని తెలిపారు. వెంటనే పీఆర్సీ నివేదికను అందించి, రెండు నెలల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. డీఏలను జీపీఎఫ్‌లో జమ చేయడంతో పాటు సీపీఎస్ ఉద్యోగులకు నగదు రూపంలో చెల్లించాలని సూచించారు. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన సుమారు రూ.10 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రతి నెల రూ.2 వేల కోట్ల చొప్పున బకాయిలను చెల్లించి ఉద్యోగులకు ఊరట కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తుందన్న నమ్మకంతో ఇప్పటివరకు ఓపిక పట్టామని, ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు, ఉద్యోగుల కుటుంబాల్లో కూడా పండగ వాతావరణం తీసుకురావాలని అన్నారు. "మా న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తే 13 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు ప్రభుత్వానికి అండగా ఉంటారు. మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు.. ప్రభుత్వంలో భాగస్వాములమే" అని స్పష్టం చేశారు. వాట్సాప్‌లో ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య దూరం పెంచేలా కొందరు అనుచిత సందేశాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. మంత్రులను, వారి కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా విమర్శించే విధానాన్ని టీజీఈ జేఏసీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. తమ ఉద్యమం గాంధేయ మార్గంలో శాంతియుత పోరాటమని స్పష్టం చేశారు. "ఈనెల 10న హైదరాబాద్‌లో లక్ష మంది ఉద్యోగులతో నిర్వహించే సభ కంటే, ముందుగానే ప్రభుత్వం స్పందించి, ఆ సభను అభినందన సభగా మారుస్తుందా, లేక ఉద్యోగుల నిరసన సభగా మారుస్తుందా అన్నది ప్రభుత్వమే నిర్ణయించుకోవాలి" అని ఏలూరి శ్రీనివాసరావు అన్నారు.







**ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదు**

సమావేశంలో భాగస్వామ్య ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, రెండో పీఆర్సీ నివేదికను వెంటనే తీసుకుని అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న హైదరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, గురువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చావ రవి, దామోదర్ రెడ్డి, సదానంద గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,కొంగర వెంకటేశ్వరరావు, కొనిదెన శ్రీనివాస్, మోదుగు వేలాద్రి, అమరనేనీ రామారావు, పుల్లయ్య, కృష్ణ చైతన్య భార్గవ్, సుబ్బయ్య, పరిష పుల్లయ్య, కళ్యాణం నాగేశ్వరరావు, గోపీచంద్, వేణు, శ్రీమతి ఏసుపాదం, రమణ యాదవ్, బిక్కు, వెంకటరమణ, కోటి లింగయ్య, వెంకటేశ్వర్లు, బెజ్జంకి ప్రభాకర చారి, తాళ్లూరి శ్రీకాంత్, కట్ట శేఖర్, టిపిటిఎఫ్ విజయ్, ఎలమద్ది వెంకటేశ్వర్లు, హరికృష్ణ కోణార్, కొమరగిరి దుర్గాప్రసాద్, జెడ్ఎస్ జైపాల్, దుర్గ భవాని, పారుపల్లి నాగేశ్వరరావు, ఎస్.కె. రంజాన్, ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, పెద్దినేని రాధాకృష్ణ, బుస చంద్రశేఖర్, కోటపాటి రుక్మారావు, అస్లాం, గుర్రం శ్రీనివాసరావు, విజయ, రాధికా రెడ్డి, కోమలి,వీరన్న, కృష్ణ, మున్సిపల్ సుధాకర్, బుర్రి వెంకటేశ్వర్లు, జి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు. భారీ సంఖ్యలో ఉద్యోగులు హాజరైన ఈ సన్నాహక సమావేశం విజయవంతంగా జరిగింది.

---

## వంతెన మంజూరైనా.. వాగు కష్టాలు తీరేదెప్పుడు?

### - ఆరికాయలపాడు - జన్నారం వాగుతో రైతులు, అవస్థలు

**ఏన్కూర్, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ఆరి కాయలపాడు –జన్నారం గ్రామాల మధ్య వాగుపై వంతెన లేక రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి మంజూరైంద ని అధికారులు, నాయకులు చెబుతున్నా.. పనులు మాత్రం ప్రారంభం కాలేదు. వాగు వద్దకు వచ్చి పరిస్థితులు పరిశీలించిన దాఖలాలు లేవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటల రవాణా, వ్యవసాయ పనులకు ఆటంకం ఏర్పడుతోందని, అత్యవసర సమయాల్లో మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. బ్రిడ్జి ఎప్పుడు నిర్మిస్తారు.. తమ కష్టాలు ఎప్పుడు తీరుస్తారని రైతులు, వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.





## పేకాట స్థావరంపైన సదాశివపేట పోలీసుల మెరుపు దాడి

**సంగారెడ్డి, సెప్టెంబర్ 6, నేటి శుభోదయ :** ఆదివారం రోజున మద్యానం అందాజ 03.30 గంటలకు సదాశివపేట పట్టణ పరిదిలోని క్రిస్టియన్ శ్మశాన వాటిక వెనకాల సర్వే నెంబర్ 761 లోని పాడుపడ్డ రేకుల షెడ్ లోపల కొంత మంది వ్యక్తులు డబ్బులు పెట్టి, మూడు ముక్కల పేకాట జూదం అడుచున్నరనే సమాచారము మేరకు దీనిపై వెంటనే స్పందించిన SI లక్ష్మారెడ్డి తన సిబ్బందితో పేకాట స్థావరంపైన దాడి చేసి ఇట్టి దాడిలో 9 మందిని పట్టుకున్నారు వారి వివరాలు తెల్పుత్తు చౌదరి ప్రకాష్, చీల వీరేశం, గొంటెల నరేందర్, చినమల శ్రీనివాస్, అల్లొల సతీష్ కుమార్ , అల్లం నాగరాజు, ఎగమామిడి శ్రీనివాస్, బొడగమ్మ వీరేశం, బంటు మహేశ్ కుమార్ సదాశివపేట వాసులు వద్ద నుండి నగదు 23,000/– రూపాయలు, 10 సెల్ ఫోన్స్, 6 మోటార్ సైకిళ్ళను స్వాదినం చేసుకొని పట్టుపడిన జూదదారులపైన



తెలంగాణ గెమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ వెంకటేష్ తెల్పినారు. సదాశివపేట పట్టణ మరియు మండల పరిదిలో ఎక్కడైనా అక్రమ జూదం ,పేకాట లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదు , శాంతి భద్రతలకు విగాతం కలిగిస్తే కటిన చర్యలు తప్పవు అని ఇన్స్పెక్టర్ తెల్పినారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620